Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, కొవ్వూరు, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 174 విశాఖపట్నం, 22 ఏప్రిల్ 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత



- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన ప్రపంచనేతలు
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం

- వార్త 2 లో..



## నా ప్రతి అడుగు.. ఆలోచన.. మీ కోసమే

**అమరావతి:** 'స్వర్ణాంధ్ర-2047' అందరి ఆకాంక్షల సమాహారమని..ప్రజల మద్దతు, సహకారం, సమష్టి కృషితో ఆ కలను నిజం చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. నా ప్రతి అడుగు, ఆలోచన, కార్యక్రమం ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసమే.. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకూ భరోసా ఇచ్చేలా పాలన సాగిస్తా' అని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. పల్లె నుంచి దేశ, విదేశాల్లోనూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 'ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి అవకాశం ఇచ్చిన తెలుగు ప్రజలకు రుణపడి ఉంటా. మీ ఆదరాభిమానాలు, నమ్మకం. నా బాధ్యత, నిబద్ధతలను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా ఉత్సాహం నింపారు. మీ కలలు, ఆకాంక్షలు సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తా' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### నాలెడ్జ్ ఎకానమీని తీర్చిదిద్దుదాం...

'ప్రపంచ ఆవిష్కరణలు, అవకాశాలకు కేంద్రంగా రాష్ట్రాన్ని మలచాలనేదే నా తపన. థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా ...(మిగతా 2లో)

# గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం



- ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక
- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

**రాజమహేంద్రవరం, విశాఖ సమాచారమ్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని అన్నారు. 990 కోట్ల రూపాయలతో డయాఫ్రం వాల్ నిర్మాణం జరుగు తుందని తెలియజేశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారు.. కానీ, గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటున్నాం ...(మిగతా 2లో)

ఏపీ, తెలంగాణ హైకోర్టుల **న్యాయమూర్తుల బదిలీ**

బంగారం దూకుడు.. రూ.లక్షకు చేరువలో **పసిడి ధర**

**ఆ భవనాన్ని అప్పగించండి..**
విశాఖ శారదాపీఠానికి తితిదే నోటీసు

ఎస్ఎస్సీ నియామక **పరీక్షలకు 'ఆధార్ బయోమెట్రిక్'**

2

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



- అర్జీలు పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి
- అర్జీలు పునరావృతం అయితే అధికారులే పూర్తి బాధ్యత వహించాలి
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 402 విజ్ఞప్తులు
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీల పరిష్కారానికి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు.... జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి చీఫ్ సిటీ ప్లానింగ్ అధికారి ప్రభాకర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...(మిగతా 2లో)

## అమెరికాతో ట్రేడ్ డీల్ విషయంలో జాగ్రత్త..

ఆ దేశాలకు చైనా హెచ్చరిక

- వార్త 2వ పేజీలో

## 'ర్యాలీని రాజకీయం చేయొద్దు.. వెళ్లిపోండి'..

- విడదల రజినికి చేదు అనుభవం
- ర్యాలీ నుంచి పక్కకు వెళ్తున్న విడదల రజిని



**చిలకలూరిపేట, విశాఖ సమాచారమ్ :** చిలకలూరి పేట పట్టణం, పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల ...(మిగతా 2లో)

## మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి : ఏపీ మంత్రులు



**అమరావతి:** ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ...(మిగతా 2లో)

MGT2
Meet, Greet & Treat
Meet • Greet • Treat
Fun • Fellowship • Friendship



on 22nd April, 2025, from 9:00 am to 6:00pm
Venue: 3rd Floor, Alluri Seetharamaraju Vignana Kendram, Dabagardens, Visakhapatnam.
A Day Out for SENIOR CITIZENS to foster Fun, Fellowship & Friendship
Organised by : CONCERN Charitable Trust & Vizag Children's Club
In association with Alluri Seetharama Raju Vignana Kendram
Events at a glance
GROUP EVENTS
* Musical Chairs
* Ball & Bucket
* Stick Bindi Blindfolded
* Grouping game
INDIVIDUAL EVENTS
* Singing
* Dance
* Mimicry
* Comedy
* Puzzles & Jokes
Body & Mind Games
* Brain Gym exercise
* Mobility exercise on chair
* Memory test
OTHER ATTRACTIONS
* Lucky Dip every half an hour
* Surprise Gifts
* Competition Prizes
Registration Fee
Senior Citizen - Single Rs.300/-
Senior Citizens - Couple Rs.500/-
(Special Offer)
No Registration at the venue
Scan to Register
BANK DETAILS
CONCERN
A/c No. 39844243093
IFS Code : SBIN0007642
Please Share your registration screenshots with your Name to 8688739376
Which includes Breakfast, Lunch, Tea / Coffee & Snacks, Competition prizes, Lucky dip, Surprise gifts etc.
Dr. P. K. Jose 9440156638
Dr. K. Rama Prabha 9492348428
S. Veerabhadra Rao 9393949345
To avail entry badge please show your payment screenshot at the reception.
Hearty welcome to all the Senior Citizens

## మావోయిస్టులకు మరో దెబ్బ..

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు అగ్రనేతలు మృతి



**రాంచీ:** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా జార్ఖండ్‌లో సీఆర్‌పీఎఫ్ భద్రతా దళాలు, స్టేట్ పోలీస్ కోబ్రా కమాండోలకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో పది మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. వీరిలో మావోయిస్టు కీలక నేత వివేక్ కూడా చనిపోయినట్టు తెలుస్తోంది. వివేక్‌పై కోటి రూపాయల రివార్డు కూడా ఉంది. వివరాల ప్రకారం.. వరుస ఎన్‌కౌంటర్లతో సతమతమవుతోన్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. జార్ఖండ్) లోని బొకారో జిల్లా లాల్‌పానియా ప్రాంతంలోని లుగు హిల్స్ సీఆర్‌పీఎఫ్ భద్రతా దళాలు, స్టేట్ పోలీస్ కోబ్రా కమాండోలు సోమవారం తెల్లవారుజామున జాయింట్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురుపడగా ఇరు వర్గాల మధ్య ఎదురుకాల్పుల జరిగాయి. ఈ భీకర ...(మిగతా 2లో)

2nd pages.qxd 4/21/2025 8:26 PM Page 2



## విద్యా వాతావరణం, మౌళిక సదుపాయాల

# కల్పనే ప్రభుత్వ ధ్యేయం...




**అరకు లోయలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు భవనాల ప్రారంభోత్సవంలో మంత్రి సంధ్యారాణి**

**పాడేరు/అరకులోయ, విశాఖ సమాచారమ్ :** సంతృప్తికర విద్యా వాతావరణం, విద్యార్థులకు మౌళిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేసారు. సోమవారం అరుకు లోయలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పథంలో కీలక ముందడుగు వేసిందని చెప్పారు. డిగ్రీ కళాశాలకు అనుబంధంగా కోటి రూపాయల వ్యయంతో నిర్మి0చిన అదనపు భవనాలను మంత్రివర్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, అరుకు వంటి గిరిజన ప్రాంతాలలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో ఈ అదనపు భవనాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. "గ్రామీణ మరియు ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమీపంలోనే అందించాలన్న ఆలోచనతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందని, అభివృద్ధి అనేది నగరాలకు మాత్రమే పరిమితం కాకూడదని గ్రామాలకు, గిరిజన ప్రాంతాలకు విస్తరించడం ద్వారా సమాజంలో సుస్థిర మార్పు వస్తుంది అని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, ల్యాబొరేటరీస్, గ్రంథాలయం తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతమున్న భవనం కూడా పాతబడిన విషయం గుర్తించామని, ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలింపజేసి అవసరమైతే మరమ్మత్తులు చేయిస్తామని, పూర్తిగా పాడైపోతే దాని స్థానంలో కొత్తది నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ . జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ డా. ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎస్. శ్రీనివాసరావు, జిసిసి, ఆర్టిసి చైర్మన్లు కె. శ్రావణ్ కుమార్, దొన్నుదొర, ఇ.ఇ వేణుగోపాల్, ఎ.ఇ ధ్రువకుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికాతో ట్రేడ్ డీల్ విషయంలో జాగ్రత్త..

### ఆ దేశాలకు చైనా హెచ్చరిక



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల నుంచి బయటపడేందుకు అనేక దేశాలు అగ్రరాజ్యంతో బిజీబిజీగా చర్చలు జరుపుతున్నాయి. అయితే, టారిఫ్‌ల ) నుంచి ఉపశమనం కావాలంటే చైనా )తో ఆర్థిక బంధాన్ని తెంచుకోవాలని తన మిత్ర దేశాలకు ట్రంప్ ) సర్కారు షరతు పెట్టినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ వార్తలపై తాజాగా బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ ప్రయోజనాలకు నష్టం కలిగించేలా నిర్ణయాలు తీసుకుంటే ప్రతీకార చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. "చైనా ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశమైనా అమెరికాతో ఒప్పందం (Trade Deal) కుదుర్చుకుంటే దాన్ని మేం తీవ్రంగా వ్యతిరేకిస్తాం. ఒకవేళ అలాంటి పరిస్థితి ఎదురైతే దాన్ని ఎన్నటికీ అంగీకరించబోం. మా నుంచి ప్రతిస్పందన కూడా అదే స్థాయిలో ఉంటుంది. ఇతరుల ప్రయోజాలను పణంగా పెట్టి తాత్కాలికంగా, స్వార్థపూరితంగా లాభం పొందాలనుకోవడం.. పులి చర్మం కోసం దాంతోనే డీల్ చేసుకోవడం లాంటిది. దీని వల్ల ఎవరికీ ఎలాంటి ప్రయోజనం చేకూరదు. స్వల్పకాలిక లాభాల కోసం వెళితే.. అది ఎప్పటికైనా మనకే హాని చేస్తుందన్న విషయాన్ని దేశాలు గుర్తుంచుకోవాలి. బుజ్జగింపులతో శాంతి స్థాపన జరగదు. రాజీ పడితే గౌరవం లభించదు" అని చైనా తమ ప్రకటనలో హెచ్చరించింది.

## 4.40 కోట్లతో నిర్మించిన సంపంగి వాగు బ్రిడ్జ్ ప్రారంభం

**అరకులోయ (విశాఖ సమాచారం ) :** దుంబ్రిగుడ మండలం కించుమండ వద్ద గల సంపంగి వాగుకు పరిశిల వద్ద 4.40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమైన సంపంగి వాగు బ్రిడ్జ్‌ను రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, కించుమండ గ్రామ0 తో పాటు మరో 16 గ్రామాలకు చెందిన సుమారు 3,500 మంది జనాభాకు రహదారి కష్టాలకు చెక్ పెట్టడం జరిగిందని తెలిపారు ఎస్ సి ఎ 2022-23 కింద చేపట్టిన ఈ బ్రిడ్జ్ నిర్మాణ పనులను కేవలం 15 నెలలలోనే పూర్తి చేసి 17 గ్రామాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఇంజినీరింగ్ అధికారులను మంత్రి అభినందించారు. ఆ రహదారి ప్రధాన రహదారి ఐన ఎన్ హెచ్ కు అనుసంధానం అయి ఉన్నదున ఆయా గ్రామాలు అభివృద్ధి దిశగా కీలకమైన అడుగు వేసినట్టు మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ . జేసి, ఐటిడిఎ ఇంచార్జ్ పిఒ డా. ఎం జే అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎస్. శ్రీనివాసరావు, జిసిసి, ఆర్టిసి చైర్మన్లు కె. శ్రావణ్ కుమార్, దొన్నుదొర, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, ఇ.ఇ వేణుగోపాల్, ఎ.ఇ ధ్రువకుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, కళాశాల భోధన, భోధనేతర సిబ్బంది మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, ధింసా నృత్యంతో స్వాగతం పలికి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## బంగారం దూకుడు.. రూ.లక్షకు చేరువలో పసిడి ధర

**ఇంటర్నెట్ డెస్క్:** అంతర్జాతీయంగా నెలకొన్న డిమాండ్ కారణంగా బంగారం ధరకు మళ్లీ రెక్కలు వస్తున్నాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య పోరు, డాలర్ బలహీన పడడం వంటి కారణాలతో మదుపర్లు బంగారం వైపు మొగ్గు చూపుతుండడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర పెరుగుతూనే ఉంది. దీన్ని అనుసరించి దేశీయంగానూ పసిడి ధర పరుగులు పెడుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.99,600 పైనే పలుకుతోంది. రూ.లక్షకు కాస్త దూరంలో నిలిచింది. అటు వెండి సైతం కిలో రూ.98 వేలుగా ఉంది. అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1493 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,747 వద్ద గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు 3,393 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా- చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని అనలిస్టులు చెబుతున్నారు.

## మావోయిస్టులకు మరో దెబ్బ..

### ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు అగ్రనేతలు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు మొత్తం పది మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయినట్టుగా సమాచారం. ఎనిమిది మంది మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం, అక్కడ.. మందుగుండు సామగ్రిని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే, కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని సీఆర్‌పీఎఫ్ అధికారులు వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌లో పది మంది మావోయిస్టులు చనిపోగా.. వారిలో ముగ్గురు అగ్రనేతలు మృతిచెందారు. వివేక్, అరవింద్ యాదవ్, సాహెబ్ రామ్ ఉన్నారు. వీరిలో అగ్రనాయకుడు వివేక్‌పై కోటి రూపాయల రివార్డు ఉంది. మిగిలిన వారి వివరాలు తెలియాల్సి ఉంది. వివేక్ స్వస్థలం జార?ండ్ రాష్ట్రం ధన్ బాద్ జిల్లా తుండి. జార?ండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో జరిపిన విధ్వంసకర ఘటనల్లో వివేక్ హస్తం ఉంది. మొత్తం 50 కేసుల్లో వివేక్ వాంటెడ్‌గా ఉన్నాడు. గెరిల్లా యుద్ధతంత్రాల్లో ఆరితేరిన వ్యక్తిగా వివేక్‌కు గుర్తింపు ఉంది. చలపతి తరువాత మరో కీలకమైన కేంద్రకమిటీ సభ్యుడుగా ఉన్నాడని పోలీసులు తెలిపారు.

## ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ

**ఢిల్లీ:** ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథరావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.

## ఆ భవనాన్ని అప్పగించండి..

### విశాఖ శారదాపీఠానికి తితిదే నోటీసు

**తిరుమల :** తిరుమలలో విశాఖ శారదా పీఠం భవనాన్ని ఖాళీ చేసి తమకు అప్పగించాలని తితిదే అధికారులు మఠానికి నోటీసు జారీ చేశారు. స్థానిక గోగర్భం డ్యామ్ సమీపంలో ఉన్న విశాఖ శ్రీశారదా పీఠం భవనం ముందు, వెనుక నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టగా.. అప్పటి వైకాపా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆక్రమణలను క్రమబద్ధీకరించింది. దీనిపై ప్రజాసంఘాలు, హిందూ ధర్మ పరిరక్షణ సంఘాలు మఠం ఎదుట ఆందోళన చేపట్టాయి. అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి : ఏపీ మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## నా ప్రతి అడుగు.. ఆలోచన.. మీ కోసమే

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దుకుందాం. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4కు శ్రీకారం చుట్టా. ప్రతి సంపన్నుడూ.. పేదవారి కోసం పాటుపడాలి. గతంలో నేను ప్రారంభించిన జన్మభూమి సమాజంలో మార్పుతెచ్చింది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆత్మగౌరవం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది**

'ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్న వారిలో ముందువరుసలో ఉన్నాం. 2047 నాటికి ప్రపంచంలో తెలుగు జాతిని శక్తిమంతం చేద్దాం. అందరూ ఇందులో భాగస్వాములు కండి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

### ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల

### సంతాపం తెలిపిన ప్రపంచనేతలు

### ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సిఎంల సంతాపం



**న్యూఢిల్లీ :** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ- వర్గాలు వెల్లడించాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు-. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు-. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఎస్ఎస్‌సీ నియామక పరీక్షలకు 'ఆధార్ బయోమెట్రిక్'

**ఢిల్లీ:** స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నిర్వహించే అన్ని నియామక పరీక్షలకు ఆధార్ ఆధారిత ధ్రువీకరణను అమలు చేయనుంది. ఏప్రిల్ 20న అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. రాబోయే అన్ని పరీక్షలలో అభ్యర్థుల గుర్తింపును ధ్రువీకరించడానికి 'ఆధార్ బయోమెట్రిక్'ను తప్పనిసరి చేయాలని ఎస్ఎస్‌సీ నిర్ణయించినట్లు వెల్లడించారు. TG EAPCET: టీజీ ఈఏపీసెట్ అగ్రికల్చర్, ఫార్మా హాల్ టికెట్లు వచ్చే నెల నుంచి తాము నిర్వహించే అన్ని నియామక పరీక్షలకు ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ విధానంలో అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సమయంలోను, పరీక్ష కేంద్రానికి హాజరైనప్పుడు తమ ఆధార్‌ను ఉపయోగించి వ్యక్తిగత గుర్తింపును సులభంగా ధ్రువీకరించుకోగలుగుతారని ఎస్ఎస్‌సీ తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో తెలిపింది.


## 'ర్యాలీని రాజకీయం చేయొద్దు.. వెళ్లిపోండి'..

(మొదటి పేజీ తరువాయి)

రజినికి చేదు అనుభవం ఎదురైంది. తాము శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని రాజకీయం చేయొద్దని ఆమెను పలువురు ముస్లింలు అడ్డుకున్నారు. వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్ ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ చిలకలూరిపేటలో ముస్లింలు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. కళామందిర్ సెంటర్ నుంచి ఇది ప్రారంభమైంది. చౌత్రా సెంటర్ వద్దకు రాగానే మాజీ మంత్రి విడదల రజిని అందులోకి ప్రవేశించి కొంత దూరం నడిచారు. ఈ క్రమంలో కొందరు అభ్యంతరం తెలిపారు. దాంతో ర్యాలీ నుంచి వెళ్లిపోవాల్సిందిగా పోలీసులు ఆమెను కోరారు. 'అన్ని చోట్ల నిరసన ర్యాలీలు జరుగుతున్నాయి.. పలు పార్టీల నాయకులు పాల్గొంటున్నారు.. చిలకలూరిపేటలో మాత్రమే కాదు కదా ' అని పోలీసులతో రజిని వాగ్వాదానికి దిగారు. 'ర్యాలీలో పార్టీలకతీతంగా ముస్లింలంతా పాల్గొన్నారు. అందుకే ఒక పార్టీకి చెందిన మిమ్మల్ని వద్దన్నాం' అని రజినికి కొందరు ముస్లింలు తెలిపారు. చేసేదేమీ లేక ఆమె వైకాపా నాయకులతో ర్యాలీ నుంచి దూరంగా వెళ్లి, విలేకరులతో మాట్లాడి వెళ్లిపోయారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అధికారులు

# ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి



(మొదటి పేజీ తరువాయి)

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీదారుని దరఖాస్తు ముగింపు చేసే ముందు జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం...**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు శాఖాపరమైన సమీక్ష నిర్వహించి, పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదేవిధంగా అర్జీలు ఎక్కువగా వస్తున్నట్లయితే ప్రత్యేక అధికారిని నియమించి అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పింఛన్ల పంపిణీ, అర్జీదారుల భూమి సమస్యలు పరిష్కరించడంలో క్రింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం లేదా బాధ్యతారాహిత్యం వహించినట్లయితే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్రోల్మెంట్ ఆఫ్ ఎంప్లాయిస్ ఇన్ హౌస్ హెూల్డ్ సర్వే పెండింగ్ వివరాలను సంబంధిత అధికారుల నుండి కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎన్రోల్మెంట్ కానీ వారి వివరాలను వారం రోజులలోపు నమోదు అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా విజన్ డాక్యుమెంట్ ప్రగతిని సమీక్షించారు. జిల్లాలో వివిధ శాఖలలో పెండింగ్ లో ఉన్న అర్జీల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీదారుల వద్దకు వెళ్లి వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను సేకరించి మొబైల్ యాప్ ఫీడ్ బ్యాక్ కలెక్షన్ రిపోర్ట్ నందు నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ అదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 402 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 173 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 36, జీవీఎంసీ సంబంధించి 110 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 83 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

## గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అని వెల్లడించారు నిమ్మల రామానాయుడు.. ఇక, డయాఫ్రమ్ వాల్ పై అవగాహన లేకుండా వైసీపీలో ఇరిగేషన్ మంత్రులు మాట్లాడారు.. ముఖ్యమంత్రిగా జగన్ ఏనాడు పోలవరం ప్రాజెక్టుపై ధ్యస పెట్టలేదని విమర్శించారు. 1200 కోట్లతో పోలవరం ఎడమ కాలువ పూర్తి చేస్తున్నాం.. ఈ వేసవిలో కాల్వల మరమ్మతుల కోసం 366 కోట్ల రూపాయలు కేటాయించామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు .. సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా, ఈ ఏడాది డిసెంబర్ చివరినాటికి డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామన్నారు. రాజమహేంద్రవరంలో మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. జగన్ ఇరిగేషన్ శాఖలోనే రూ.18వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టి వెళ్లారని, గత ప్రభుత్వం లష్కర్లకు ఏడాది జీతాలు బకాయిలు పెడితే.. కూటమి ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. అసలు ప్రాజెక్టులో డయాఫ్రమ్ వాల్ ఉందో లేదో కూడా వైకాపా నేతలకు తెలియదు. దానిపై వారికి అవగాహన కూడా లేదు. గతంలో చంద్రబాబు రూ.430 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు. రూ.990 కోట్లతో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టాం. రెండు కట్టర్లు, రెండు గ్రాబర్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ఏప్రిల్ 20 నాటికి 202 మీటర్లకుపైగా వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశాం. ఏప్రిల్ 30 కల్లా మూడో కట్టర్ అందుబాటు-లోకి వస్తుంది. వర్షాకాలంలో సైతం పనులు జరిగేలా, ఎగువ కాపర్ డ్యామ్‌ను బలోపేతం చేయడానికి బట్రస్ డ్యామ్ మే నెలకల్లా పూర్తి చేస్తాం. డయాఫ్రమ్ వాల్ పూర్తయ్యే వరకు వేచి చూడకుండా.. సమాంతరంగా గ్యాప్-1 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ నిర్మాణాన్ని ఏప్రిల్‌లో మొదలుపెట్టాం. గ్యాప్-2 వద్ద ఈసీఆర్ఎఫ్ డ్యామ్ పనులు ఈ ఏడాది నవంబర్ 30లోగా మొదలుపెట్టేలా సీఎం చంద్రబాబు ప్రణాళికను అమలు చేస్తామని మంత్రి నిమ్మల తెలిపారు.

# నూతన జడ్జిను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** విశాఖపట్నం జిల్లా నూతన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా బాధ్యతలు చేపట్టిన చిన్నం శెట్టి రాజుని, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు మొక్కను బహుకరిస్తూ, నూతన పదవిలో విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశం విశాఖపట్నం జిల్లా జడ్జి కార్యాలయంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది. న్యాయ వ్యవస్థలో విశిష్ట స్థానాన్ని అధిరోహించిన చిన్నం శెట్టి రాజు నియామకం, విశాఖపట్నం జిల్లా పరిపాలనకు గౌరవ సూచికగా భావిస్తున్నామని ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ పరస్పర సమన్వయంతో సమాజానికి మెరుగైన న్యాయం అందించగలమని తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు వచ్చే నెల 10 లోగా దరఖాస్తు చేసుకోవాలి : ఎంపీడీవో వి. విజయలక్ష్మి



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు కొరకు అర్హులైన అభ్యర్థులు వచ్చే నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వి.విజయలక్ష్మి తెలిపారు. బిపిఎల్ అభ్యర్థుల స్వయం ఉపాధి రుణాలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న కార్పొరేషన్ రుణాలను అర్హులైన వారందరూ సద్వినియోగపరుచుకోవాలని దీని కొరకు లబ్ధిదారులు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటో, కుల ధ్రువీకరణ, ఆధార్ తో లింకు ఉన్న ఫోన్ నెంబర్, విచారణత కలిగిన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# "సన్ గ్రీన్ " ఆధ్వర్యంలో రక్తదానం




**అరకులోయ, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించి అల్లూరి జిల్లా దుంబ్రిగుడ మండలంలోని కురిడి గ్రామంలో సన్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 30 మంది రక్త దాతలు రక్తాన్ని దానం చేసినట్లు సన్ గ్రీన్ సమస్త ఫౌండర్ మరియు డైరెక్టర్ డాక్టర్ కె.శృతి తెలియజేశారు.బొబ్బిలి వాస్తవ్యులైన కర్రి సూర్యనారాయణ పేరున 2014లో తమ సంస్థ ప్రారంభమై మైదాన ప్రాంతంలోనూ,గిరిజన ప్రాంతంలోనూ పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.తాను హార్టికల్చర్ ఆఫీసర్ గా స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన అనంతరం వ్యవసాయం, ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు, గిరిజన ప్రాంతాల్లో పూతోటల అభివృద్ధిలో ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ప్రపంచ మానవ హక్కుల రక్షణ సంస్థ లో జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా ఉన్న డాక్టర్ కె.శృతి తరచూ మన్నె ప్రాంతాల్లో పర్యటిస్తూ పలు గిరిజన సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు.

# చందనోత్సవంలో పిల్లలకు సౌకర్యాలు కల్పించండి

**సింహాచలం, (విశాఖ సమాచారమ్):-** ఈ నెల ముప్పైన నిర్వహించనున్న చందనోత్సవంలో శ్రీ వరలక్ష్మి నృసింహ స్వామివారిని నిజరూప దర్శనం చేసుకునేందుకు వేలాదిగా హాజరుకానున్న బాలలకు తగినన్ని సౌకర్యాలతో కూడుకున్న సంపూర్ణ ఏర్పాట్లను సింహాచలం దేవస్థానం అధికారులు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో వివిధ ఆదేశాలు సూచనలు జారీ చేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు,సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అన్ని క్యూ లైన్లలో తల్లి పాలు పట్టే ప్రత్యేక కేంద్రాలు తగినన్ని ఏర్పాటు చేయాలని,క్యూ లైన్లలో వచ్చే పిల్లలకు మంచి నీళ్లు,వేడి పాలు,బిస్కెట్లు పంపిణీ చేయాలని సూచిస్తున్నట్టు తెలిపారు,అలాగే గర్భిణీలు,బాలింతలకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికా యుతంగా వ్యవహరించాలని ఆదేశాలు జారీచేస్తున్నామని అన్నారు, దివ్యాంగ బాలలకు ట్రై వీలర్లు ద్వారా ప్రత్యేక దర్శనం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు,తప్పిపోయిన పిల్లలను త్వరితగతిన వారి తల్లిదండ్రుల చెంతకు చేరుకునేలా పోలీసు,స్త్రీ, శిశు,సంక్షేమ శాఖ,చైల్డ్ లైన్ సహాయ సహకారాలు తీసుకోవాలని సూచిస్తున్నామని అన్నారు.

అలాగే ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వంచే రూపొందించబడ్డ వివిధ చట్టాలు,సంక్షేమ పథకాలపై ఫ్లెక్సీలు,బోర్డులు ప్రజలందరూ వీక్షించేలా ఏర్పాటు చేస్తూ చర్యలు చేపట్టాలని కోరారు,ఈ ఉత్సవాల్లో నూటికి నూరు శాతం బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు చేపడుతూ విజయవంతం చేయాలని ఆదేశాలిస్తున్నట్టు సీతారాం తెలిపారు.



## ప్రశాంతంగా ముగిసిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష

**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** మరుపాక ఆదర్శ పాఠశాలలో ఆరువ తరగతి ప్రవేశ పరీక్ష సోమవారం ప్రశాంతంగా ముగిసింది. సందర్భంగా ప్రిన్సిపాల్ కె సత్య సునీల్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో ఆరువ తరగతి ప్రవేశం కొరకు 322 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు.మరుపాక ఆదర్శ పాఠశాలలో సోమవారం నిర్వహించే ప్రవేశ పరీక్షకు 303 మంది హాజరయ్యారన్నారు. ఇంకను 19 మంది హాజరు కాలేకపోయారన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల ను రోస్టర్ పద్ధతిని అనుసరించి ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో సమాచారం అందజేస్తామని, అలాగే నోటీసు బోర్డు నందు కూడా వారి పేర్లను అతికించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడి, మహనీయులు జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన కళామండలి రాష్ట్ర కార్యదర్శి ఆతవ ఉదయ్ భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పూలే, అంబేద్కర్ జయంతోత్సవాల సభను నిర్వహించారు. అంతకుముందు పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు నడిపిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత వహించిన మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణం, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు, పార్కు స్థలంలో బుద్ధుడు విగ్రహం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కోరారు. దీనికి నాయకులు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి అంబేద్కర్ సేవా రత్న అవార్డు అందుకున్న కాటపల్లి అప్పారావును పలువురు ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బహుజన కళామండలి సభ్యులు ఆలపించిన పలు చైతన్య గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం. వి సువర్ణరాజ్, ఎంఈఓ బి. పడాల్ దాస్ మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మాజీ వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపు రెడ్డి సింహాచలం నాయుడు, టిడిపి నాయకులు ఎల్లేటి కరుణాకర రావు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. వి రమణ, గండిపడాల అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. eT-SrDME-WAT-302-2025, తేదీ. 15.04.2025

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో సీనియర్ సెక్షన్ ఇంజనీరు /C&W/BD/విశాఖపట్నం, రాయగడ & కోరాపుట్ పరిధిలో 140 టన్నుల డీజిల్ బ్రేకు డౌన్ క్రేను నెంబర్లు 144001, 142034, 144032 యొక్క ఇతర సిస్టమ్స్ మెయింటెనెన్స్ కొరకు నాన్-కంప్రెహెన్సివ్ AMC3 (మూడు) సంవత్సరాలు నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹55,22,400/-.

టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-

బయానా: ₹1,10,500/-, పూర్తి చేయు కాలం: 3 (ముడు) సంవత్సరాలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 08.05.2025న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు (ఫ్రైట్), వాల్తేరు

PR-53/Q/25-26

# మంచి పౌష్టికాహారం - ఆరోగ్య అభివృద్ధి కీలకం

## తురకలపూడి లో పోషణ పక్వాడ కార్యక్రమంలో వైద్యాధికారిణి డి. సంధ్యారాణి




**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని తురకలపూడి గ్రామ సచివాలయం లో శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా ఎంపీడీఓ వి. విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. సీడీపిఓ పుష్పదేవి మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆదేశాల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమాలో భాగంగా ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నిర్వహిస్తునట్లు సీడీపిఓ తెలిపారు. గర్భవతి నిర్ధారణించినప్పటికీ బిడ్డ పుట్టి రెండు సంవత్సరాలు వరకు వెయ్యి రోజులు పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం సంరక్షణ పట్ల గర్భిణీలు బాలింతల తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. తురకలపూడి వైద్యాధికారిణి డి. సంధ్యారాణి మాట్లాడుతూ కామార దశలో ఉన్న గర్భిణీలు పాలిచ్చే తల్లులు పోషకాహార లోపాలు తగ్గించడానికి ఆరోగ్యంగా మెరుగుపరచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం పిల్లలు జీవితంలో వెయ్యి రోజులు దృష్టి సారించి పిల్లల అభివృద్ధి కీలకమని అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలందరి కుటుంబ సభ్యులకు పిల్లల ఆహార ఆరోగ్య అలవాట్లు ఉండే పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యర్రంశెట్టి గోవింద్, ఆయుష్ వైద్యురాలు రామలక్ష్మి, అంగన్వాడీ సూపర్ వైజర్ లు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# విజయరామరాజుపేటలో తాండవిస్తున్న పారిశుధ్యం.!!!

● చెత్త, చేదారాలు తో కంపు కొడుతున్న ● మంగళాపురం ఆనకట్టకు కాలువ ● స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి తుట్లు పొడుస్తున్నట్లు అధికారులు ● కాగితాలకే పరిమితమవుతున్న స్వచ్ఛ భారత్, స్వచ్ దివాస్ ● కన్నెత్తి చూడని పంచాయతీ అధికారులు, కార్యదర్శి

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని విజయరామరాజుపేట గ్రామంలో మంగళాపురం ఆన కట్టకు వెళ్లే పంట కాలువ గ్రామం మీదుగా వెళ్లడం వలన కాలువ మొత్తం చెత్త నిండిపోయి తీవ్ర దుర్గంధంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న సరే పంచాయతీ కార్యదర్శి కి చీమకుట్టినట్టు కూడా లేదు గ్రామస్తులు కాలువ శుభ్రపరచమని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరే పంచాయతీ అధికారులు గ్రామస్తులు పెట్టుకున్న మొరను పెడచెవిన పెడుతూ ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తూ కేవలం కాగితాలకే గ్రీవెన్స్ డే ను పరిమితం చేయడం జరుగుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలోని ప్రధాన కావడంతో కాలువ నిండా చెత్త పేరుకుపోయి మురుగునీరు వెళ్లడానికి చోటు లేకపోవడంతో రోడ్లపైకి ప్రవేశిస్తుండడం వలన దోమల బెడద తో గ్రామస్తులు విష జ్వరాలు బారిన పడే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. కనీసం దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని దీనిపై తక్షణమే జిల్లా పంచాయితీ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ఇది ""స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కి నిదర్శనమా...!!

● నూకాంబికా అమ్మవారి పండగ వేళ అనకాపల్లి పరువు తీస్తున్న జీవీఎంసీ అధికారులు ● అనకాపల్లి పట్టణ నడిబొడ్డున "మురుగు నీరు ప్రవాహం" ● మురుగు నీరుతో చెరువులా మారిన మెయిన్ రోడ్డు ● ఏ డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చిన్నారుల ఆరోగ్య పరిస్థితి పట్టించుకోని వైనం.. ● మెయిన్ రోడ్డు లో తాండవిస్తున్న అపారశుధ్యం ● దుర్గంధం దుర్భరంగా తయారైయిన పారిశుధ్యం ● ప్రజలు అనారోగ్యాలకు కారణం అవుతున్న జీవీఎంసీ శానిటేషన్ విభాగం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని గ్రేటర్ విశాఖ జీవీఎంసీ అనకాపల్లి జోన్ 81 వార్డు పరిధిలోని గవరపాలెం నూకాలమ్మ ఆలయానికి వెళ్లే దారి లో ఏ డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ సమీపంలో లో పాత జగన్నాద్ థియేటర్ వద్ద బొడ్డేడ వీధి ఎదురుగా డ్రైనేజీ కాలువలు పొంగి పోర్లి మెయిన్ రోడ్డు మీద అపరిశుభ్ర డ్రైనేజీ మురుగు నీరు రోడ్డు పై ప్రవహిస్తూ పెద్ద చెరువును తలపిస్తుంది. వార్డులోని రోడ్డు జల మాయమమవుతుంది. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతూ విష జ్వరాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ లోని పూడికలు పేరుకు పోవడం తో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోవడంతో కాలువలు నిండిపోయి మురుగు నీరు నడి రోడ్డు మీద ప్రవహిస్తుండం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రెయినేజీలను శుభ్రం చేయకపోవడం తో మురికి నీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. దీంతో సమీపంలో ఉన్న ప్రజలు దుర్వాసన భరించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల సంఖ్య విపరీతంగా పెరగడం తో ప్రజలు అనారోగ్యాలు పాలవుతున్నారు. రోడ్ల పైకి మురికి నీరు వస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ మురికి నీటి దుర్వాసన, దోమల వ్యాప్తి వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ బ్లీచింగ్ పౌడర్ చల్లిన జాడే లేదని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కనీసం నెలకు ఒక్కసారైనా మురికి నీటి కాలువలను శుభ్రం చేయాల్సి ఉండగా అవేమి పట్టనట్టుగా క్లాప్ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు మొద్దు నిద్రను వీడి డ్రెయినేజీలోని చెత్తా చెదారాన్ని తొలగించి డ్రైనేజి కాలువల్లో మురుగు నీరు రోడ్డు మీద కి ప్రవహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ లో శిక్షణ

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-**

మండలంలోని వడ్డాది లో నేషనల్ టాలెంట్ స్కూల్లో స్కౌట్ మాస్టర్ ఆరిపాక జగన్ ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రథమ సోపాన్ ట్రైనింగ్ లో భాగంగా గంటికొర్లం, లోవ వీరనారాయణం గ్రామంలో కొండపైకి ట్రెక్కింగ్ టెంట్ మేకింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ కరెస్పాండెంట్ వి. రామరాజు మాట్లాడుతూ ఈ శిక్షణ తదుపరి చదువులకు, ఉద్యోగ అవకాశాల్లో ఉపయోగపడుతుందని తెలియజేశారు.



# గుడుపమ్మ తల్లి క్షేత్రం పాంగణంలో స్వచ్ఛభారత్



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ చలో కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం రేపాక గ్రామంలో శ్రీ గుడుపమ్మ తల్లి క్షేత్రం ద్వాదశ అమ్మవార్ల శక్తిపీఠం గుడి ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా ,రోడ్లు, గ్రామ రోడ్డు కాలవలు, వీధుల్లో డ్రైనేజ్ లేవని వారికి వివరించారు. గ్రామ ప్రజలకు తెలిపిన విషయాన్ని బిజెపి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, గ్రామ బిజెపి అధ్యక్షుడు విజయకుమార్, మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ, మాజీ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఈగల వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గట్టెం నానాజీ, మండల షెడ్యూల్ కులాల అధ్యక్షులు బంగారు శివ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొంతిన ఆధ్వర్యంలో రాంకీ జన్మదిన వేడుకలు




**కశింకోట, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ జన్మదిన వేడుకలను కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోమవారం సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా రాంకీ పేరున ప్రేమ సమాజం లో ఆశ్రయం పొందుతున్న వారికి రెండు నెలలు సరిపడా నిత్యావసర సరుకులను గొంతిని శ్రీనివాసరావు తన ఆర్థిక సహాయంతో,జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి , బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు చేతుల మీదుగా గొంతిని శ్రీనివాసరావు ప్రేమ సమాజానికి అందించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు కలగా సోమేశ్వరావు, ఉల్లింగల రమేష్,షేక్ బాబర్, నైనంశెట్టి రమణారావు,మజ్జి నిరంజన్ కుమార్, మజ్జి ప్రకాశ్,జెర్రి పోతుల నూకినాయుడు,గొంతిని ఈశ్వర రావు,భీమవరం సర్పంచ్ సత్తిబాబు,సిదిరెడ్డి శ్రీను విసన్నపేట,మొదలగు కూటమి నాయకులు వీర మహిళలు పాల్గొని భీమర శెట్టి రాంకీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాని కలిసిన పోలీస్ ప్రతినిధులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐ.పి.ఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ వినతి పత్రంలోని అంశాలను గమనించి, వాటిపై త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారుల సంక్షేమం పట్ల పూర్తి నిబద్ధతతో ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు అప్పలనాయుడు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం సభ్యులు ఎస్సై శేషగిరిరావు, మహిళా హెడ్ కానిస్టేబుల్ లలిత, జిల్లా కమిటీ సభ్యులు మొహిద్దిన్, అచ్చయ్య, శేషాద్రి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ గిరిజన గ్రామం పశువుల బందలో వైద్య సేవలు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ఆదివాసి గిరిజన గ్రామం పశువుల బంధలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండలంలోని అవును వాడ పంచాయతీ సామలమ్మ కొండ శిఖర పశువులబంధ ఆదివాసి గిరిజన గ్రామంలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ( ఎం పి హెచ్ ఎస్ ) ఏ మహేష్ ఆధ్వర్యంలో, ఏ ఎన్ ఎం పి భాను మరియు ల్యాబ్ టెక్నీషియన్ వసంత సమూహంగా పశు వుల బందులో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువుల బంధ గ్రామంలో ఉన్న ఏడు కుటుంబాలను కలుసుకొని ఆరోగ్యపరమైన అవగాహన కలిగించి సూచనలు అందించారు. వీరి ఆధ్వర్యంలో 12 మందికి రక్త పరీక్షలు జరిపామని కావలసిన వారికి మందుల అందించి నట్లుగా వీరు తెలిపారు. వీరితోపాటు అవురువాడకు చెందిన ఆశా వర్కర్లు కూడా ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు.

2nd pages.qxd 4/21/2025 8:26 PM Page 4





# పుస్తకాల చోరీ

**బు**ద్ధుందా నీకు....ఎందుకొస్తావయ్యా లైబ్రరీకి...అని లైబ్రేరియన్ పెద్దగా అరుస్తుంటే అక్కడ ఉన్న వారందరి చూపులూ అతనివైపు మళ్ళాయి.

లైబ్రేరియన్ కోపంతో అరుస్తున్నాడు. ఆయన ముందర ముప్పై ఏళ్ళ వ్యక్తి తల వంతుకుని నిల్చున్నాడు. అతని చుట్టూ లైబ్రరీకి చెందిన నలుగురు ఉద్యోగులు నిల్చున్నారు.

ఇతనిని పోలీసులకు అప్పగించవలసిందే అని లైబ్రేరియన్ స్వరం పెంచి చెప్పాడు.

అక్కడున్న వారందరం లైబ్రేరియన్ టేబుల్ వద్దకు చేరాం.

తల దించుకుని నిల్చున్న వ్యక్తి రెండు పుస్తకాలను దొంగిలించి వేసుక్నన్ చొక్కా కింద దాచి పెట్టుకుని బయటకు వెళ్ళిపోవ డానికి ప్రయత్నించినప్పుడు పట్టుబడ్డాడు. అతను దొంగిలించిన పుస్తకాలు రెండూ టేబుల్ మీదున్నాయి.

ఒకటి మనసుకి తోచినట్లు బతుకు. జేమ్స్ ఆలన్ రాసిన పుస్తకం.

రెండోది ఎం.ఎస్. ఉదయమూర్తి రాసిన ఆలోచనలు పుస్తకం.

ఈ రెండు పుస్తకాలు పాజిటివ్ థింకింగుకి దోహదపడేవే. ఇలాంటి పుస్తకాలు చదివేవాళ్ళు ఎక్కువ మందే. పుస్తకం నిండా అండర్ లైన్స్ ఉంటాయి.

ఆ మనిషి ఎందుకీ రెండు పుస్తకాలను దొంగిలించాడో తెలీలేదు. కానీ పుస్తకం దొంగిలించి పట్టుబడ్డ వ్యక్తిని ఆ రోజే మొదటిసారిగా చూశాను.

ఉద్యోగం లేని మనిషి. నలిగిన బట్టలు. ఆరడుగుల ఎత్తు. రబ్బరు చెప్పులు వేసుకున్నాడు.

ఎన్ని రోజులుగా ఇలా పుస్తకాలు దొంగిలిస్తున్నావు అని లైబ్రేరియన్ విచారణ మొదలుపెట్టాడు.

అక్కడ పుస్తకాలు చదవడానికి వచ్చిన వారిలో ఒకడు ఇలాంటి దొంగల్ని విడిచిపెట్టకూడదండి...నాలుగు కొట్టండి అని చెప్పాడు.

పట్టుబడి నిల్చున్న వ్యక్తి ఏమీ మాట్లాడలేదు. అతను గతంలో ఎన్ని పుస్తకాలు తీసుకువెళ్ళాడా అని అక్కడున్న రిజిస్టరులో చెక్ చేస్తున్నారు.

అతని ఇంటి అడ్రెస్ తెలిసింది. అతను తరచూ పుస్తకాలు చదవడానికి వచ్చిపోతుం టాడని అక్కడున్న రిజిస్టర్ వల్ల తెలిసింది.

దేశంలో కోట్లకు కోట్లు దోచుకుంటున్న వారిని విడిచిపెడుతున్నారు. ఇలా అమాయకు డిని పట్టుకుని ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

లైబ్రేరియన్ చెప్పాడు....

పుస్తకాన్ని ఎవరైనా దోచుకుపోతే వాటికి నేను డబ్బులు కట్టాలి. అది నీకు తెలుసా... దొంగతనాల్లో చిన్నా పెద్దా అనే తేడాలుం డవు. దొంగతనం దొంగతనమే. శిక్షార్హమే.

లైబ్రేరియన్ చెప్పింది నిజమే. లైబ్రరీలో పుస్తకాలు కనిపించకుండా పోతే లైబ్రేరియన్ జీతంలో కోత విధిస్తారు. ఏడాది చివర్లో పుస్తకాల స్టాక్ తీసినప్పుడు కనిపించని పుస్తకాలంటూ ఓ జాబితా తయారు చేసి వాటి డబ్బులు కట్టించుకుంటారు. ఈ శిక్ష నుంచి తప్పించుకోవడం కుదరదు.

అందుకే లైబ్రేరియన్ కోపం అంతలా ఉంది.

ఇంతలో ఒకడు ఎలా సార్ ఈ వెధవ పుస్తకాలు దొంగిలించాడని కనిపెట్టారు అని అడిగాడు.

అదా, మా సిబ్బందిలో ఒకడు ఇతనిని గమనిస్తూనే ఉన్నాడండి....అతను పుస్తకా లను తీసుకుని చొక్కా లోపల ఉంచుకుని బయటకు వెళ్ళడానికి ప్రయత్నించినప్పుడు అతను పట్టుకున్నాడండి అన్నాడు లైబ్రేరియన్.

సరే. ఇంతకూ పుస్తకాల దొంగలను ఎలా శిక్షిస్తారు...పోలీసు స్టేషన్లో ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు. అతను దొంగిలించిన రెండు పుస్తకాల మొత్తం ధర వంద రూపాయలు. పైగా పుస్తకాలు తీసేసుకు న్నారు. ఇప్పుడు అతని మీంద పుస్తకాలను దొంగిలించడానికి ప్రయత్నించాడనే ఫిర్యాదు చేయవలసి ఉంటుంది. ఇలాంటి పుస్తకాల దొంగలకు ఎలాంటి శిక్షలు వేస్తారు అని ఏవేవో ఆలోచనలు.

పుస్తకాలు దొంగిలించి పట్టుబడిన వ్యక్తి ఒక్క మాటా చెప్పడం లేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్ల లాభం లేదు అని లైబ్రేరియన్ కూడా గ్రహించాడు. కనుక ఆ మనిషి దగ్గర తెల్ల కాగితం ఇచ్చి తాను దొంగతనం చేసినట్టు రాసివ్వమని అడిగాడు లైబ్రేరియన్.

అతను రాయను అని తల ఊపాడు.

అలాగైతే పోలీస్ స్టేషనుకి పోవాల్సిందే అన్నాడు లైబ్రేరియన్.

అయితే అక్కడున్న వారిలో కొందరు ఎందుకొచ్చిన గొడవ రాసివ్వమన్నారు. కానీ అతనేమీ మాట్లాడలేదు.

కొందరేమో అయ్యిందేదో అయ్యింది...పుస్తకాలు తీసుకున్నారు కదా అతనిని ఈ సారికి వదిలెయ్యండి అని జాలిపడ్డారు.

అప్పుడు లైబ్రరీ ఉద్యోగులలో ఒకడు సార్ ఇతనొక్కడే కాదండి...ఇలాంటి దొంగలు నలుగురైదుగురు ఉన్నారండి...వారిలో ఇతను పట్టుబడ్డాడంతే అన్నాడు,

ఆ రోజుకి లైబ్రరీ మూసిన తర్వాత అత నిని పోలీస్ స్టేషనుకి తీసుకుపోవాలని నిర్ణ యించుకున్నారు. అతనిని ఓ మూల నిలబెట్టారు.

పుస్తకం కొనలేని స్థితి అతనితో దొం గతనం చేయించింది. అది తప్పే. అయిన ప్పటికీ దొంగిలించైనా పుస్తకం చజవాలనే ఆసక్తి అతనిలో ఉందనే విషయం ఆలోచింపచేసింది.

లైబ్రరీలో పుస్తకాలు తీసుకుని తిరిగివ్వని వారెందరో ఉన్నారు. ఉంటారు.

ఓమారు ఓ రాజకీయ నేత ఓ మనిషిని పంపి పది పదిహేను పుస్తకాలు తీసుకున్నారు. వాటిని ఆయన తిరిగివ్వనే లేదు. సార్ పుస్తకాలు ఇవ్వండని అడిగే సాహసం చేయగలడా లైబ్రేరియన్.

కాస్సేపు తర్వాత లైబ్రేరియన్ ఓ కాగితం మీద జరిగిందంతా రాసి అతనిని సంతకం చేయమన్నాడు. అతను సంతకం చేశాడు. కానీ అందులో ఏం రాసి ఉందో అతను చూడలేదు. తన పని అయిపోయిందన్నట్టుగా మళ్ళీ ఓ మూలకెళ్ళి నిల బడ్డాడు.

ఈ సంఘటనకు ముగ్గురి దగ్గర సాక్షి సంతకాలు తీసుకున్నారు.

అతనిని చూస్తే నాకు జాలి వేసింది. అనం తరం అతనిని బయటకు పంపించేశారు.

ఆ తర్వాత అతను చాలా సహజంగా ఏమీ జరగనట్టుగా లైబ్రరీకి వస్తున్నాడు. పుస్తకాలు చదువుతున్నాడు. పోతున్నాడు. అతనికి పుస్తకాలను ఇంటికి తీసుకుపోవడానికి అనుమతించలేదంతే.

రోజులు మామూలుగానే సాగిపోతున్నాయి.


నిజం చెప్పాలంటే పుస్తకాలను దొంగిలిం చేవారు ఎప్పుడూ ఉంటారు. ఏ లైబ్రరీలో కూడా పుస్తకాలు కనిపించకుండా పోవడ మనేది సర్వసాధారణం. ఎంతలా పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఎవరో ఒకరు దొంగతనం చేస్తారు.

పుస్తకాలను సొంతం చేసుకోవడంలో ఉన్న ఆనందమే వేరు. కానీ అందరూ పుస్తకాలను కొనలేరు కదా. కొందరు ఎవరడిగినా పుస్తకాలను ఇంటికి ఇవ్వరు. కావాలంటే అతని వద్దే చదమని ఇస్తారు. అందుకు కారణం, పుస్తకాలను తీసుకుపోయిన వారు తిరిగివ్వకపోవడమే.

ఓమారు రీడర్స్ డైజెస్ట్ అనే మ్యాగజైన్లో ఓ వ్యాసం చదివాను. ఒకతను పుస్తకాలు దోచుకుని వాటితో సొంతంగా ఓ లైబ్రరీ ఏర్పాటు చేసినట్టు.

**– యామిజాల జగదీశ్**

# గ్రీసులో తొలి మహిళా డాక్టర్




**పు**రాతన గ్రీస్‌లో ఒకానొకప్పుడు మహిళలు వైద్య విద్యను చదవడానికి వీల్లేని విధంగా చట్టాలు ఉండేవి. అయితే ఈ చట్టాన్ని ఉల్లంఘించిన తొలి మహిళా ఆగ్నోడైస్. అదెలా జరిగిందో తెలుసుకుందాం.

క్రీస్తు పూర్వం 300లో జన్మించిన ఆగ్నోడైస్ తన జుత్తును కత్తిరించుకుని పురుషుడి వేషంలో అలెగ్జాండ్రియా వైద్య విద్యాలయంలో చేరింది.

వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసిన ఆగ్నోడైస్ ఓరోజు ఏథెన్స్ వీధుల్లో నడిచి వెళ్తుండగా ఊహాతీత సంఘటన జరిగింది.

ప్రసవ వేదనలో ఉన్న ఒక మహిళ ఏడుపులు ఆగ్నోడైస్ కు వినిపించాయి. వెంటనే ఆమె ఆ మహిళ వద్దకు వెళ్ళింది తనవంతు సాయం చేయడానికి.

అయితే, ఆ స్త్రీ ఆగ్నోడైస్‌ను పురుషుడిగా భావించి తీవ్రమైన నొప్పితో ఉన్నప్పటికీ తనను తాకడానికి వీల్లేదని చెప్పింది.

విషయం గ్రహించిన ఆగ్నోడైస్ ఎవరికీ ఏ అనుమానం రానట్లుగా తాను పురుషుడిని కానని, సాటి మహిళనని చెప్పి ధైర్యమిచ్చింది. ప్రసవవేదనతో ఉన్న స్త్రీకి సుఖప్రసవం జరగడానికి ఆగ్నోడైస్ సహాయం చేసింది.

ఈ విషయం అనతికాలంలోనే ఏథెన్స్ అంతటా తెలిసిపోయింది. అనారోగ్యం తో బాధపడుతున్న మహిళలందరూ చికిత్స కోసం ఆగ్నోడైస్ వద్దకు వెళ్లడం ప్రారంభించారు.

దీంతో మగ వైద్యులు అసూయపడి ఆగ్నోడైస్ పై ఉన్నవీ లేనివీ చెప్పి ఆమెను ఇబ్బందులపాలు చేశారు. ఆమెను పురుషుడిగా చిత్రించి మహిళా రోగులను తన వలలో వేసుకుని దగా చేస్తున్నట్లు ఆరోపించారు.

ఈ వివాదం తారస్థాయికి చేరింది.

ఆమెపై విచారణ జరిపారు.

ఆగ్నోడైస్ న్యాయస్థానంలో జడ్జీ ముందు తాను స్త్రీ అని నిరూపించారు. అంతా విన్న కోర్టు తాను పురుషుడిని అబద్ధం చెప్పి వైద్య కళాశాలలో చదవటం నేరమని, చట్టాన్ని ఉల్లంఘించడమేనని మరణశిక్ష విధించారు. అయితే ఈ శిక్ష కలకాలం రేపింది. మరణశిక్ష విధించిన న్యాయమూర్తుల భార్యలు తిరుగుబాటు చేశారు. ఆగ్నోడైస్‌ను చంపితే, తాము కూడా ఆమెతో పాటు మరణిస్తామని హెచ్చరించారు. ఈ హెచ్చరికతోపాటు ఇతర మహిళల ఒత్తిళ్లను తట్టుకోలేక, న్యాయమూర్తులు ఆగ్నోడైస్ కు విధించిన మరణశిక్షను రద్దు చేశారు. అంతేకాకుండా ఆగ్నోడాస్ వైద్య వృత్తిని కొనసాగించడానికి అనుమతించారు. మహిళలందరూ ఆమె వైద్యం చేయవచ్చని ప్రకటించారు.

ఈ విధంగా, ఆగ్నోడైస్ మొట్ట మొదటి గ్రీకు మహిళా వైద్యురాలిగా చరిత్ర పుటలకెక్కారు. గైనకాలజిస్ట్‌గా ఆమె తనదైన ముద్ర వేశారు. ఆగ్నోడైస్ విధినిర్వహణలో ఉన్నట్లు చిత్రీకరించే ఓ ఫలకాన్ని కూడా రూపొందించారు.

**– యామిజాల**

# ఆనందం కరువైన అభివృద్ధి




**'ఆ**నందమె జీవిత మకరందం' అంటాడు సినీ కవి సముద్రాల. ఇంతకూ సదరు ఆనందానికి మూలకందం ఏది? అంతులేని సంపదలా? అఖండ జ్ఞాన విజ్ఞానాలా? శాంతి సామరస్యాలా? స్నేహమయ సామాజిక సంబంధాలా? జనచైతన్యమా? ప్రజానుకూల పాలనా విధానాలా? ఇటీవల విడుదలైన 'ప్రపంచ సంతోష నివేదిక' (2025) వీటన్నిటిని తనదైన శైలిలో విశ్లేషించి దేశాలకు ర్యాంకులిస్తుంది. వీటిల్లో కొన్ని మన కళ్ళు తెరిపిస్తాయి. కొన్ని నివ్వెర పరుస్తాయి. కొన్ని ఉసూరుమనిపిస్తాయి.

ఈ నివేదిక ప్రపంచ దేశాల్ని మూడు గ్రూపులుగా విడదీస్తుంది. మొదటి 48 దేశాలు ఆనందంలో ముందున్నవి. వీటిలోనూ అగ్రభాగాన వున్న 20 దేశాల్లో 14 పారిశ్రామిక యూరపు దేశాలు. ఫిన్‌లాండుది ప్రథమ స్థానం. డెన్మార్క్, ఐస్లాండు నార్వే, స్వీడన్లవి తర్వాతి స్థానాలు. ఆశ్చర్యం ఏమంటే కోస్టారికా, మెక్సికోలకు మొదటి పది ర్యాంకుల్లో చోటు దక్కడం. ఎల్ సాల్వడార్, నికరాగువా, వియత్నాంలు మొదటి గ్రూపులోకి దూసుకురావడం. ఇక అమెరికా 11 స్థానాలు పోగొట్టుకొని 24వ స్థానానికి దిగజారిపోగా, బ్రిటన్ 2017 తర్వాత ఎప్పుడూ లేనట్టుగా 23వ స్థానంతో సరిపెట్టుకుంది! ఇజ్రాయిల్ 8వ స్థానంలో నిలిచి నివ్వెరపరిచింది. రెండో గ్రూపులోని 49 దేశాల్లో జపాన్, దక్షిణ కొరియా, మలేషియా, రష్యా, చైనా, వెనిజులాలున్నాయి. నేపాల్ 92వ స్థానంలో నిలిచి ఈ గ్రూపులో చోటుదక్కించుకోడం విశేషం. మూడవ గ్రూపులోని 51 దేశాల్లో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ లు క్యూ గట్టగా ఆఫ్ఘనిస్తాన్ అట్టడుగుకు చేరింది. ఆశ్చర్యం ఏమంటే మానవాభివృద్ధిలో ఎదురులేని క్యూబా, సంపద (జిడిపి) స్థానే ఆనందాన్ని (జిహెచ్‌పి) అభివృద్ధికి గీటురాయిగా లెక్కించుకొనే భూటాన్‌తో సహా 48 దేశాలకు ఈ నివేదికలో చోటే చిక్కలేదు. వాటి డేటా అందుబాటులో లేదట!

సహజంగానే తలసరి సంపద, ఆయుష్షు, స్వేచ్ఛ, శాంతి, అవినీతి రాహిత్యం, ప్రభుత్వాల మీద నమ్మకం, భవిష్యత్తు మీద భరోసా%ొ%ఇవన్నీ సంతోషానికి తూకపురాళ్ళుగా ఈ నివేదిక తీసుకుంది. దీనికోసం ప్రపంచ బ్యాంకు సుస్థిరాభివృద్ధి గణాంకాలను వాడుకుంది. మరోవైపు "సంతోషం అంటే జీవితంలోని తృప్తే" అంటుందీ నివేదిక. స్నేహ హస్తమందించడం, కలిసి మెలిసి జీవించడం, స్నేహితులను సమకూర్చుకోడం, ప్రేమగా పలకరించుకోడం, ఇతరుల్ని నమ్మడం, జీవితాన్ని ప్రేమించడం, నిస్పృహకు లోనుగా కుండడం, పరస్పరం పంచుకోవడం, ఉమ్మడితనం లాంటివన్నీ సంతోష హేతువులుగా లెక్కిస్తుంది. సామాజిక జీవితానికి పెద్ద పీట వేస్తుంది. శరణార్థుల్ని ఆదుకోమంటుంది. మరీ చిన్న కుటుంబాల్లో సంతోషం వుండదంటుంది. ఇంట్లో నలుగురైదుగురుండే లాటిన్ అమెరికా దేశాల్ని సంతోష ధామాలంటుంది. కోవిడ్ తర్వాత మనుషుల్లో మంచి మార్పు వచ్చిదంటుంది. స్థిమితపడ్డాక మళ్ళీ వెనక్కి పోతున్నామన్న శంకనూ లేవనెత్తుతుంది. ఇలాంటి గీటురాళ్ళ కోసం "గాలప్ వరల్డ్ పోల్" డేటాను ప్రమాణంగా తీసుకుంటుంది.

మన యువత ఒంటరిదై పోవడాన్ని అన్నిటికంటే ప్రధాన సమస్యగా ఈ నివేదిక పేర్కొంటుంది. మన యువకులు స్నేహం చేయడం మరిచిపోతున్నారట. సమాజానికి దూరంగా వుండిపోతున్నారట. వీరిలో నిస్పృహ పెరుగుతోందట. వ్యవస్థల పట్ల విశ్వాసం క్రమంగా సడలుతోందట. ఈ ధోరణి అమెరికాలోనూ, దక్షిణ కొరియాలోనూ మరీ తీవ్రంగా వుందట.

ఇంత చెప్పిన "ప్రపంచ సంతోష నివేదిక" సైన్సూ, సంపద వున్నంత మాత్రాన సంతోషంగా వున్నట్టు చెప్పలేమంటోంది. పారిశ్రామికంగా, వైజ్ఞానికంగా ఎంతో ముందున్న అమెరికా, యూరపు దేశాలు సంతోషపరంగా వెనక్కి వెళుతున్నాయని హెచ్చరిస్తోంది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాల్లో ఆత్మహత్యలు పెరుగుతున్నాయనీ అక్కడి లక్ష మరణాల్లో 23 ఆత్మహత్యలేననీ లెక్కేసి మరీ చెప్తోంది. ఈ దేశాల పురుషుల్లో, మధ్య వయస్కుల్లో నిస్పృహ, అభద్రతా పెరగడం ప్రమాదకరమంటోంది.

ఇక్కడితో ఈ నివేదిక ఆగలేదు. పారిశ్రామిక దేశాల్లో వస్తున్న రాజకీయ మార్పుల్ని, ఓటింగు సరళిని కూడా ఇది సంతోషంతో ముడిపెట్టింది. అక్కడ శరణార్థుల పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందట. ప్రపంచీకరణ అంటే ఏవగింపు వచ్చేసిందట. ఎన్నికల్లో సంప్రదాయ వ్యవస్థల పట్ల, పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల నమ్మకం సడలిపోతోందట. కొత్త పార్టీలు పుట్టుకొస్తున్నాయట. తీవ్ర వామపక్షం వైపో, పచ్చి మితవాదం వైపో ఓటర్లు వొరిగిపోతున్నారట. బ్రెక్సిట్, ట్రంప్ విజయం, ఇటీవల జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్, ఫిన్లాండుల్లో వచ్చిన రాజకీయ మార్పులు ఈ అభద్రత వల్లా, ఈ అపనమ్మకం వల్లా వచ్చినవేనట!

ప్రపంచీకరణ, ఆటోమేషన్, వ్యాపారాల్లో అవినీతి సంప్రదాయ రాజకీయాల్ని కుదిపేస్తున్నాయట. జీవితంలో తృప్తి లేకపోవడమంటే ప్రజాస్వామ్యంలో నమ్మకం లేకపోవడమేనని ఈ నివేదిక విశ్లేషించడం పెద్ద హెచ్చరిక! ఈ ధోరణి ఒక సంస్కృతిగా మారడంతో ఇచ్చిపుచ్చుకోడాల్లో కూడా అభివృద్ధి చెందిన దేశాలు వెనకబడి పోతున్నాయనడం పెద్ద ప్రమాదసూచిక!

ఈ రిపోర్టు కొన్ని "భయాల్ని" కూడా ముందుకు తెచ్చింది. సంప్రదాయ విలువలు నానాటికి పలచబడిపోవడం, వ్యవస్థల మీద నమ్మకం సడలిపోవడం, ప్రపంచీకరణను జనం ఈసడించుకోవడం, వర్గ పోరాటాలు విస్తరించడం ఇవన్నీ ఈ "భయాల" కిందికి వస్తాయి! రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కూడా ఇంకా ఈ ధోరణి ఏమిటని ఈ నివేదిక నిర్వేదపడుతుంది! బెర్లిన్ గోడ పతనమయ్యాక కూడా ఇలా జరగడమేమిటని దిగాలు పడిపోతుంది. మరీ అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా ఈ వాతావరణం కనిపించడమా అని హైరానా పడుతుంది.

అదే సమయంలో ఇంకో కోణం నుంచి చూస్తే మానవ చరిత్రలో మనం ఎప్పుడూ ఎరగనంత సంపన్నులం. విద్యావంతులం. ప్రపంచ జ్ఞానం వున్నవాళ్లం. ఏడాదికి 500 డాలర్ల సాయం ఆపన్నులకు అందిస్తున్న వాళ్ళం. ఎంత సంతోషాన్నైనా సంపాదించుకోగల స్తోమత వున్నవాళ్లం. దీన్నీ మరిచిపోరాదంటుందీ నివేదిక. కానీ విచిత్రమేమంటే నలుగురు కూర్చుని భోంచేయడం, పోగొట్టుకున్న పర్సును తిరిగి తెచ్చివ్వడం లాంటి వాటిని కూడా సంతోష సూచికలో చేర్చిన "ప్రపంచ సంతోష నివేదిక" జాతులకు జాతుల్నే నిర్మూలన చేస్తున్న యుద్ధాల గురించి మాట్లాడదు. జాతి విద్వేషాల గురించి ప్రస్తావించదు. అసమానతల్ని పట్టించుకోదు. సకల మానవ విలువల్నీ హరిస్తున్న కార్పొరేట్ సంస్కృతిని గురించి పెదవి విప్పదు. నానాటికి హరించుకుపోతున్న ఉపాధి గురించి నోరెత్తదు. చివరగా చెప్పుకోవలసింది మన దేశం గురించి! భారతదేశం 128వ స్థానం నుంచి 11 స్థానాలు ఎగబాక గల్గింది. అయితే ఎంత విశ్వగురు స్థానంలో వున్నా నేపాల్, పాకిస్తాన్లతో సహా 117 దేశాల కంటే దిగువ స్థానంలోనే వుండిపోయింది! కాకుంటే శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్‌లు మనకంటే మరీ వెనుకబడి వున్నాయి. దీంతో తృప్తిపడి సరిపెట్టుకుందామా? కొంచెం లోతుగా ఆత్మావలోకనం చేసుకుందామా? కనీసం ఆ నిజాయితీ అయినా మనకుందా? ఇవీ ప్రశ్నలు!

**'జన విజ్ఞానం' సౌజన్యంతో**

# నేడు ప్రపంచ ధరిత్రి దినోత్సవం



**ధ**రిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం. 1970 లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకున్నాం. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం. మొదట ఐక్యరాజ్యసమితి 1969, మార్చిలో జాన్‌మెక్కల్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత అమెరికా రాజకీయవేత్త గేలార్డ్ నెల్సన్ ప్రారంభించారు . 1962లో సెనెటర్ నెల్సన్‌కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. తన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితమవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు నెల్సన్ ఒక నిర్ణయం తీసుకున్నారు . తర్వాత ప్రెసిడెంట్ కెన్నెడిని కలసి తన ఆలోచనను వివరించారు . దీని ప్రకారం ప్రెసిడెంట్ కెన్నెడి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు దేశమంతటా పర్యటించాల్సి ఉంటుంది. ఈ ఆలోచన నచ్చి కెన్నెడి పర్యటించేందుకు ఒప్పుకున్నారు . కాని ప్రెసిడెంట్ కెన్నెడి పర్యటన సఫలీకృతం కాలేదు. ఎవ్వరూ ఈ సమస్యపై అప్పటి సమాజం పెద్దగా పట్టించుకోలేదు. 1969లో సెనెటర్ నెల్సన్‌కి మరొక ఆలోచన వచ్చింది. మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ, ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడింది.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# వినోదం.. విజ్ఞానం..



**వే**సవి సెలవులు మళ్లీ వచ్చాయి. దాదాపు రెండు మూడు దశాబ్దాల క్రితం అయితే, ఎంత గొప్పగానో వుండేవి. వేసవి సెలవుల కోసం పిల్లలు, పెద్దలూ వేయి కళ్లతో ఎదురుచూసేవారు. గ్రామాల్లో వుండేవారు పట్టణాలకు, పట్టణాల్లో వుండేవారు గ్రామాల్లోని అమ్మమ్మ, నాయనమ్మల ఇళ్లకు వెళ్లేందుకు ఎంతో ఉత్సుకతతో వుండేవారు. వేసవి సెలవులు పిల్లలకు ఆహ్లాదకర సమయం. వేడి గాలులు వీస్తున్నా, స్నేహితులతో ఆడుకోవడం, కొత్త ప్రదేశాలు చూడటం, కొత్తకొత్త ఆహార పదార్థాలను రుచి చూడటం మహా సరదాగా వుంటుంది. వేసవి సెలవులు పిల్లలకు అతి పెద్ద ఆటవిడుపుగా, మనోల్లాస వేదికలుగా వుంటాయి. కాలంతో పాటు జీవన విధానంలోను, బాల్యంలోనూ అనేక మార్పులొచ్చాయి. నేటి తరానికి ఆధునిక వేసవి మొక్కుబడిగా మారింది. కొందరు విద్యార్థులకైతే, మామూలు రోజులకూ వేసవి సెలవులకు పెద్ద తేడా కనిపించదు. అయితే ఈ సెలవులను కేవలం వినోదం కోసమే కాకుండా, వారిలో విజ్ఞాన తృష్ణను పెంచేలా ప్రణాళికలు వేయడం తల్లిదండ్రుల బాధ్యత. వారి స్తోమతకు తగిన విధంగా మార్గదర్శనం చేయడం ఉపాధ్యాయుల వంతు.

'విద్య అనేది జీవితానికి సన్నాహం కాదు, విద్య అంటే జీవితమే' అంటాడు జాన్ డ్యూయీ అనే విద్యావేత్త. నేర్చుకోవడం నిరంతర ప్రక్రియ. వేసవి సెలవుల్లో పొందే అనుభవాలు, గడించే విజ్ఞానం కూడా విద్యలో భాగమే. ఈ విషయాన్ని ఇప్పటి కార్పొరేట్ చదువులు మరుగుపరుస్తున్నాయి. చాలామంది తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో పిల్లలను వివిధ కోచింగ్ సెంటర్లకు తరిమేస్తుంటారు. కేవలం పరీక్షలు, ర్యాంకుల కోణంలో కాకుండా, నిజమైన లోకజ్ఞానం కూడా అవసరమే. పిల్లల ఆసక్తి మేరకు సైన్స్ మ్యూజియంలు, ప్లానిటోరియంలకు తీసుకెళ్లడం, చారిత్రక ప్రదేశాలను చూపడం గొప్ప అనుభవం, విజ్ఞానదాయం కూడా. సమకాలీన అంశాలపై పట్టు సాధించేందుకు పుస్తకం, దినపత్రికల పఠనం, గ్రంథాలయాలకు వెళ్లడం ఎంతగానో దోహదపడతాయి. మొబైల్ ఫోన్లకు అలవాటు పడిన పిల్లలు ఇతర పుస్తకాలు చదవడం ఎప్పుడో మర్చిపోయారు. నాలుగు గోడల మధ్య పాఠ్యాంశాలను వల్లెవేసే పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేస్తే ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడంతో పాటు భాష, భావాల వెల్లడిలో సృజనకారులుగా తయారవుతారు. కంప్యూటర్ విద్యకు అలవాటు పడిన పిల్లలు అందమైన చేతిరాతను కూడా మర్చిపోతున్నారు. గతంలో సెలవుల్లో స్నేహితులకు రంగురంగుల కాగితాలపై నిండుగా, అందమైన అక్షరాలతో ఉత్తరాలు రాసే అలవాటుండేది. ఇప్పుడా అలవాటు పూర్తిగా కనుమరుగైపోయింది.

మనిషికైనా, సమాజానికైనా మార్పు, ఆధునిక జీవన విధానం అవసరమే. అయితే, అది భవిష్యత్‌ను అంధకారం చేసేదిగా వుండకూడదు. తాము చదవలేని చదువులు, తాము చేయలేని ఉద్యోగాలు తమ పిల్లల ద్వారా సాధించుకోవాలనుకునే తల్లిదండ్రుల కలలు, విద్యను వ్యాపారంగా మార్చేసిన కార్పొరేట్ విద్యాసంస్థలు, వీటికి కొమ్ముగాస్తున్న ప్రభుత్వాలు అన్నీ కలిసి పిల్లల అందమైన భవితను చిదిమేస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. లేలేత సూర్యకిరణాలు ముఖం మీద పడుతుంటే కళ్లు నులుముకుంటూ నిద్రలేచే బాల్యం ఎప్పుడో కనుమరుగైంది. తెల్లవారకముందే మోయలేనంత పుస్తకాల సంచులను భుజానేసుకుని పరుగులెత్తే బాల్యమే ఇప్పుడు మనకు దర్శనమిస్తుంది. 'పిల్లల మనసు ఒక తెల్లకాగితం లాంటిది. మనం దానిపై మంచి విషయాలు రాయాలి' అంటారు రవీంద్రనాథ్ టాగోర్. పిల్లల మనసులను సృజనాత్మకంగా వికసింపజేయడానికి వేసవి సెలవులు చక్కని అవకాశం. విజ్ఞానాన్ని, నైపుణ్యాలను అలవర్చుకునే అవకాశాన్ని కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత. మంచి పుస్తకాలు చదివే అలవాటును, ప్రకృతితో మమేకం కావడాన్ని పిల్లలకు నేర్పించాలి. తద్వారా పర్యావరణ స్పృహ అలవడుతుంది. అదే సమయంలో సాంకేతిక విజ్ఞానాన్నీ నేర్చుకోవాలి. అది పిల్లల విజ్ఞానాన్ని, భాషా నైపుణ్యాన్ని మరింత విస్తృతం చేస్తుంది. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం వంటి కళలతో పాటు క్రీడలు మానసిక వికాసాన్నిస్తాయి. పిల్లలు పాఠ్యాంశాల ఒత్తిడిని పక్కన పెట్టి, ఈ వేసవి సెలవులను వినోదాత్మకంగా, విజ్ఞానదాయకంగా గడపాలి.

**విశాఖ సమాచారమ్ డెస్క్**

# హైందవ సైన్యం మహిళా అధ్యక్షురాలిగా "చిన తల్లి"



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** హైందవ సైన్యం అల్లూరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పుత్తూరు చినతల్లి నియమితులు అయ్యారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, సనాతన ధర్మ రక్షణకై హైందవ సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు పెనుగొండ దుర్గాప్రసాద్ ఈ మేరకు ఆ సైన్యం అల్లూరి జిల్లా అధ్యక్షురాలిగా ఆమెను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూత్వం హైందవ సైన్యం అభివృద్దే లక్ష్యంగా హైందవ సైన్యం స్థాపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అల్లూరి జిల్లాలో మహిళా అధ్యక్షురాలుగా రాజవొమ్మంగి మండలం, దొడ్డి పంచాయతీ, పోదేడు గ్రామానికి చెందిన చినతల్లిని నియమించడం జరిగిందన్నారు.

# అనకాపల్లిలో చంద్రబాబు పుట్టినరోజు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన కార్యక్రమం శ్రీరామ్ దివ్యాంగులు సంక్షేమం సేవా సంఘం ఆధ్వర్యంలో చంద్రబాబు పుట్టినరోజు కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో శ్రీరామ దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు కసి రెడ్డి అర్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈరోజు 6000 రూపాయలు తీసుకుంటున్నందుకు కారణం చంద్రబాబునాయుడు కాబట్టి ఆయనకే దివ్యాంగులంతా రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ పాతాళ లక్ష్మణ , పూడి బ్రహ్మాజీ , పోసర్ల శంకర్, అక్కిరెడ్డి గోవింద, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## Spoken English -32

Fill in the blanks in the following with the proper form of the verb given after the brackets of each pair of sentences.

Answers: i) Planes (They = అవి) carry passengers.

A plane (It = అది) carries passengers.

ii) Trees (They = అవి) give shade.

A tree (It - అది) gives shade.

iii) Mothers (They = అవి) love their children.

A mother (She = ఆమె) loves her children.

iv) Teachers (They = అవి) teach.

A teacher (He/ she = ఆమె/ అతడు) teaches.

v) Parents (They = వాళ్లు) take care of their children.

A parent (he/ she = ఆమె/ అతడు) takes care of his/ her children.

గమనించండి:

| I, we, you & they | He, she, it |
|---|---|
| Come | Comes |
| Go | Goes |
| Walk | Walks |
| Teach | Teaches |

వీటన్నింటినీ క్రమం తప్పకుండా (Regular actions) చేసే పనులకు వాడతాం. అంటే రోజూ, సాధారణంగా, నిర్ణీత సమయాల్లో చేసే పనులకు వాడతాం.

Note: Come, go, walk etc.,ఇవి Ist Regular Doing Words (I RDWs).

Comes, goes, walks etc., - ఇవి IInd Regular Doing Words (II RDWs)

I get up at 6 everyday.

(నేను రోజూ ఆరింటికి నిద్ర లేస్తాను)

We start for college at 9.

(మేం కాలేజీకి తొమ్మిందింటికి బయలుదేరుతాం – (రోజూ))

You sing well.

(మీరు బాగా పాడతారు – సాధారణంగా)

You meet him every day.

(నువ్వు రోజూ అతడిని కలుసుకుంటావు)

Kamala (she) sings for movies.

(కమల సినిమాలకు పాటలు పాడుతుంది)

Suman (he) meets me everyday.

(సుమన్ రోజూ నన్ను కలుసుకుంటాడు)

The train (It) arrives here at 10 (Everyday)

( ఆ రైలు ఇక్కడికి పదింటికి చేరుకుంటుంది. (రోజూ))

అంటే Ist Regular Doing Words (I RDWs): go, come, sing, walk etc., I, we, you, they తో II RDWs (అంటే I RDWs కు, 's', 'es' చేరిస్తే వచ్చేవాటిని) He, she, it తో Regular actions ను తెలపడానికి వాడతాం. అంటే క్రమం తప్పకుండా చేసే పనులకు, ఎప్పుడూ, వృత్తిలో భాగంగా, తరచుగా చేసే పనులకూ వాడతాం.

అదేవిధంగా am/ is/ are ను కూడా ఇప్పుడూ, ఎప్పుడూ ఉండే విషయాలకు వాడతాం.

1) I am a playback singer = I sing for movies.

2) We are teachers of English = We teach English.

3) They are film actors = They act in movies.

4) Mohan (He) is at college at 9 everyday = He comes to college at 9 everyday.

5) Leela (she) is good at studies = She studies well.

6) Electricity (it) is a source of light = Electricity (it) gives us light.

గమనించాల్సిన విషయం... Am/ is/ are ....ఎప్పుడూ, ప్రస్తుతం, తరచూ ఉండటాన్ని తెలియజేస్తాయి (Present, Regular, Always, Frequent states of Being).

Ist RDW/ IInd RDW ఎల్లప్పుడూ Regular, Frequent actions ను తెలియజేస్తాయి.

**By Dr.P.V.Ram, Visakhapatnam. 9553574250**

**(Visakha Samacharam)**

# చౌర్య పాఠం చిత్ర యూనిట్ ను సత్కరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారు మహిమాన్విత అమ్మవారని అమ్మవారిని దర్శించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు సీనియర్ నటుడు రాజీవ్ కనకాల అన్నారు. మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నెల రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో ఆదివారం రాత్రిచౌర్య పాఠం చిత్ర యూనిట్ పాల్గొంది. సినిమాలో నటిస్తున్న రాజీవ్ కనకాల మాట్లాడుతూ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర హీరో హీరోయిన్లు ఇంద్ర, పాయల్, దర్శకుడు నిఖిల్, చిత్రం నిర్మాత ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాథ్ పాల్గొన్నారు. నక్కిన త్రినాథ్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగింది అనకాపల్లిలోనని ఈ చిత్రం తర్వాత అనకాపల్లి టైటిల్ తో తన స్వీయ నిర్మాణంలో అనకాపల్లిలో శరవేగంగా చిత్ర నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ చిత్రాన్ని థియేటర్లో చూసి ప్రోత్సహించాల్సిందిగా ప్రేక్షకులను కోరారు. అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 24 వ రోజు ఆది వారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ తెలుగుదేశం నాయకులు గొంతిన శ్రీనివాసరావు, పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ వారం ఉగాది పురస్కారాలు వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు పీవీకే జగన్నాధ రావు, పి శ్రీదేవి, విశాలాక్షి మహంతి ల కు ముఖ్య అతిథులు చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. అనంతరం స్థానిక దర్శకుడు నక్కిన త్రినాథ్ కు ఉగాది పురస్కారం అందజేసారు. చిత్ర యూనిట్ ను శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పీలా గోవింద సత్యనారాయణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబికా దేవస్థాన చైర్మన్ పీలా నాగ శ్రీను, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈస్టర్ ఆరాధన



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** క్రైస్తవ విశ్వాసానికి ఆధారం పునరుద్ధానం అని మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ టీ గాబ్రియేలు అన్నారు. మానవుని మరణ భయం నిత్యము వెంటాడుతూనే ఉంది. ఏసుక్రీస్తు తన పునరుద్ధానం ద్వారా మరణమును పోగొట్టి గొప్ప రక్షణ ఇచ్చారు బైబిల్లో అనేకమంది మరియ పేరు గల స్త్రీలు ఉన్నారు . వారిలో మగ్దలేనా మరియ కు ఓ ప్రత్యేకత ఉంది. ఆయన తిరిగి లేస్తారు అని చీకటి ఉండగా మరికొందరు స్త్రీలను వెంటబెట్టుకుని సుగంధ ద్రవ్యములు తీసుకుని ప్రభువుని ఎదుర్కోవడానికి వెళ్ళింది. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా పునరుత్థానుడైన దేవుని దర్శనం ఈ మగ్దలేని మరియకు మొదటగా దక్కింది. ఈమె ఒకప్పుడు ఏడు దయ్యములు పట్టి బాధించబడుతుండగా ఏసు ప్రభువు ఆ ఏడు దయ్యాలను వదిలించిన మాట తెలిసినదే. ఈనాడు దేవుడు ఉండవలసిన హృదయాలలో దెయ్యాలు నిలయాలుగా ఉన్నాయి మన హృదయాలను పరిశుభ్రం చేసుకుని లోపల ఉన్న దేవునికి వ్యతిరేకంగా ఉన్న క్రియలన్ని మార్చుకుని మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తం ఏసుక్రీస్తు నామములో బాప్తిసం పొంది దేవుని రాజ్య వారసులు కావాలని దేవుని కుమారుడైన ఏసుక్రీస్తు తనకున్న వైభవాన్ని పరలోకాన్ని విడిచి మానవజాతిని పాపముల నుండి విడిపించి మోక్ష రాజ్య వారసునిగా చేయుట కొరకు ఆయన వచ్చి చనిపోయి తిరిగి లేచిన మృత్యుంజయుడు ఏసుక్రీస్తు . అందుకే దీనిని పునరుద్దాన పండుగలు ప్రపంచ క్రైస్తవ సంఘాలు ఎంతో శ్రద్ధాశక్తులతో గతంలో చనిపోయిన తమ వారి జ్ఞాపకము చేసుకొని సమాధి వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసి వస్తారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ సంఘ పాస్టర్లు రెవ. ప్రవీణ్ కుమార్ , పాస్టర్ టీ. గాబ్రియల్ తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు

# మెగా డీఎస్‌సి లో ఆదివాసీ గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి

- శత శాతం ఉద్యోగ అవకాశాలు దక్కవలసిన చోట 6 శాతం ఇవ్వడం అన్యాయమే
- వైకాపా సీనియర్ నాయకుడు రవి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ లో ఆదివాసీ గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని గిరిజనులంతా ముక్త కంఠంతో ప్రశ్నించ వలసిన అవసరం ఉందని వైకాపా సీనియర్ నాయకుడు మోరీ రవి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గిరిజనులకు గుండెకాయ వంటి జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించిన తరువాతనే ఐదవ షెడ్యూల్ ఏరియాలో గిరిజన మెగా డీఎస్సీ ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉండగా తెదేపా నాయకులు నాడు ప్రకటించిన డీఎస్సీ గురించి అప్పటి అధికార వైకాపా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడమే గాక అరకు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన యువతకు ఇచ్చిన హామీని నేడు నెరవేర్చకపోవడం అన్యాయం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఐదవ షెడ్యూల్ ప్రాంత చట్టాలు, హక్కులు, రిజర్వేషన్లకు విరుద్ధంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ అమలు మరచారని ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజనేతరులకు మెగా డీఎస్సీలో టీచర్లుగా భర్తీ చేయడం ఒకటి బై 70, పేసా చట్టాలను ఉల్లంఘిస్తున్నారని, గిరిజన సంక్షేమ శాఖలో కూడా గిరిజనులతో ఉద్యోగాలు భర్తీ చేయకుండా, గిరిజన గురుకులంలో కూడా జోన్ వన్, జోన్ టు పరిధిలో ఉన్న ఎస్టి గెస్ట్ టీజీటీ, పిజిటిలకు తీవ్రమైన దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఏజెన్సీలో స్థానిక ఆదివాసీలకు శత శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా కూటమి ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా ఆలోచనలు చేయడం భావ్యం కాదన్నారు. ఉపాధ్యాయ రిజర్వేషన్ అమలుకై ఆర్డినెన్స్ జారీ చేయాలని, ఏజెన్సీ ఆదివాసి స్పెషల్ డి ఎస్సి నోటిఫికేషన్ జారీకి ప్రత్యేక ఆర్డినెన్స్ ఇవ్వాలని, నేడు (ఏప్రిల్ 21న) జరిగే పాడేరు ఐటిడిఏ పాలక వర్గం సమావేశంలో పై విషయాలపై ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని, లేనిపక్షంలో కూటమి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ గిరిజన ప్రజాప్రతినిధులు తమ పదవులకు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రంలోని నాతవరం గ్రామం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 75 వ పుట్టినరోజు వేడుకలు నాతవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ,తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ,మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసిదేముడు,మాజీ ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం, మండల మహిళా అధ్యక్షురాలు డి.యర్రవరం సర్పంచ్ ఇనపసపల సత్యవతి,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కొరుబిల్లి మణి,తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు,మాజీ డిసిసిబి డైరెక్టర్ కూంద్రపు అప్పలనాయుడు, యర్రా కాశీ,నాతవరం గ్రామ ప్రెసిడెంట్ శెట్టి నానాజీ,మండల వైస్ ప్రెసిడెంట్ జీవిరెడ్డి రాజుబాబు,మండల బి.సి సెల్ అధ్యక్షుడు పారుపల్లి వెంకటరమణ,మండల యస్.సి సెల్ అధ్యక్షుడు బంగారు సూరిబాబు, మాజీ ఎంపీటీసీ వీసం చిట్టిబాబు,పినిరెడ్డి పండు,అంకంరెడ్డి శివ,వనిమిన రామకృష్ణ,కొత్త సతీష్,పినిరెడ్డి శ్రీను,మహిళా కార్యకర్తలకు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరులో కలుషితనీరు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** నక్కపల్లి మండలం ఉద్దండ పురం గ్రామం, , నాలుగు మండలాలకు వాటర్ ప్లాంట్ నిర్మించడం జరిగింది, 30 రోజులు ముందు వరకు మంచి గా నీరు ఇవ్వటం జరిగింది, కానీ కొంత కాలం నుండి అనగా సుమారు 30 రోజులు నుండి ఆకు పచ్చగా మురికి గా వున్న నీరును అందిస్తున్నారు, గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, ఈ విషయం గ్రామ సభలో అడిగినా ఫలితం లేదు కావునా ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరిన ఫలితం లేకుండా పోయంది. ప్రజలు తీవరా ఇబంది పడుతున్నారు., ఇక నైనా కూటమి ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సమస్యను పరిష్కరిచాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# విద్య, ఉద్యోగ సమాచారం

## ఏపీ డీఎస్సీ 2025 నోటిఫికేషన్



మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

లి వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర, జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధుల పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. అన్ని రకాల ఎస్జీటీ పోస్టులు 6,599, స్కూల్ అసిస్టెంట్లు 7,487, వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు రెండు కలిపి 14,088 పోస్టులున్నాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు 259. జోన్-1లో 400, జోన్-2లో 348, జోన్-3లో 570, జోన్-4లో 682 పోస్టులు ఉన్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా.. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి.

**ఖాళీల వివరాలు:**

జువెనైల్ సంక్షేమ విభాగం పాఠశాలల్లో ఖాళీలు: 15

(ఎస్జీటీ- 13బీ పీఈటీ- 02)

జోన్ల వారీగా ఖాళీలు: 2,228

(ప్రిన్సిపల్- 52బీ పీజీటీ-273బీ టీజీటీ- 1,718బీ పీడీ- 13బీ పీఈటీ- 172)

దివ్యాంగుల పాఠశాలల్లో ఖాళీలు: 31

(బధిరుల పాఠశాల- 11బీ అంధుల పాఠశాల- 20)

జిల్లా స్థాయి పోస్టులు: 13,192

(ఎస్ఏ భాష-1: 534బీ ఎస్ఏ పీఈటీ- 1,664బీ ఎస్జీటీ- 5,985బీ ఇతర సబ్జెక్ట్ టీచర్ పోస్టులు 5,009)

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఖాళీలు(జిల్లా స్థాయి)- 881

(ఎస్ఏ పీఈటీ- 06బీ ఎస్జీటీ- 601బీ ఇతర సబ్జెక్ట్ టీచర్ పోస్టులు- 274)

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, బీఎడ్, డీఎడ్, డీఈఈడీ, ఏపీటెట్/సీటెట్‌లో ఉత్తీర్ణత ఉండాలి.

**పరీక్ష విధానం:**

ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్-2 మార్కులు లెక్కిస్తారు.

ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది.

వయోపరిమితి: 01.07.2024 నాటికి 18 నుంచి 44 సంవత్సరాలుబీ ఎస్సీ/ ఎస్టీ/ బీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 49 ఏళ్లు దివ్యాంగులకు 54 ఏళ్లు ఉండాలి.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.

**దరఖాస్తు ఫీజు:** ఒక్కో పోస్టుకు రూ.750.

డీఎస్సీ2024 లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదు.

**ముఖ్యమైన తేదీలు:**

ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రారంభం: 20.04.2025.

దరఖాస్తు చివరి తేదీ: 15.05.2025.

**పరీక్ష తేదీలు:** 06.06.2025 నుంచి 06.07.2025.

**హాల్‌టికెట్ డౌన్‌లోడ్:** 30.05.2025.

**ప్రాథమిక కీ విడుదల:** చివరి పరీక్ష తర్వాత 2వ రోజు

**కీపై అభ్యంతరాలు:** ప్రారంభ కీ నుండి 7 రోజులలోపు

**తుది కీ విడుదల:** అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత

**మెరిట్ జాబితా విడుదల:** ఫైనల్ కీ తర్వాత ఏడు రోజులకు

# చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా, విశాఖ తూర్పు, 12వవార్డు లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు, రాష్ట్ర టీడీపీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి. సన్యాసిరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గొప్ప విజనరి గల నాయకుడని 15సంవత్సరాలు ముఖ్య మంత్రిగా, మరో 15 సంవత్సరాలు ప్రతి పక్ష నాయకుడి గా , పోలవరం, అమరావతి, నిర్మాణాలు సర వేగంగా పూర్తి చేసుకుంటాడని, ఆయన పూర్తి ఆరోగ్యాంగా నిండు నూరేళ్లు జీవించాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, గాడి సత్యం, వార్డు ఇంచార్జ్జి, ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి పోలరావు, పార్లమెంట్ సెక్రటరీ, ఏడువాక సన్యాసి రావు, , దువ్వి తాతరావు, లాయర్ కృష్ణ, దామోదర్, నరసింగ్,ఆనంద్, బసవ దేముళ్ళు గోపి, హైమతుల్లా, గొలుసు రమణ, కృష్ణవేణి, అవాల శ్రీను పాల్గొన్నారు.

2nd pages.qxd 4/21/2025 8:26 PM Page 6



## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి , నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పరవాడ మండల పార్టీ కార్యాలయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలుకు ముఖ్య అతిథిగా పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్. ఆంధ్రప్రదేశ్ ఆయిల్స్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆదేశాల మేరకు వారి తనయులు గండి వంశి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి,పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడటిసి పైల జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు, చింతకాయల ముత్యాలు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, మండల మహిళా అధ్యక్షురాలు పైన వరలక్ష్మి, గొర్లి కనకారావు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 15 ఏళ్ళ తరువాత ఇంటికి చేరిన సిద్దయ్య



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఏప్రిల్ 2022 లో కొద్దిపాటి అంగవైకల్యంతో సరిగా నడవలేని స్థితిలో ఉన్న సిద్దయ్య అనే మానసిక రోగిని వైజాగ్ రైల్వే స్టేషన్లో ఏయూటిడి సిబ్బంది రెస్క్యూ చేసి షెల్టర్ తరలించింది. అప్పటికే 13 ఏళ్ళుగా ఎక్కడెక్కడో తిరుగుతూ వైజాగ్ చేరాడు. ఇతనికి పలుమార్లు ప్రభుత్వ మానసిక వైద్యశాలలో ట్రీట్మెంట్ ఇప్పించి, రికవరీ అయ్యాక డిశ్చార్జి తీసుకుని ఏయూటిడి జీవియంసి షెల్టర్ కి తరలించడమైనది. ఇతని ఊరు కర్ణాటక రాష్ట్రం, తుమకూరు జిల్లాలోని బుక్కపట్నం. తల్లి, తమ్ముడు ఉన్నారు. వ్యాధికి ముందు చక్కగా వ్యవసాయం చేస్తూ, చాలా ఆవులను మేపేవాడు. తల్లి కూడా ఈ వ్యాధిగ్రస్తురాలే. ఇతనికి నెమ్మదిగా వ్యాధి తీవ్రత పెరిగడంతో ఇల్లు వదిలి వచ్చేశాడు. సింగయ్య పూర్తిగా కోలుకోవడంతో శ్రద్ధా సహకారంతో నేరుగా బుక్కపట్నం తీసుకుని వెళ్లి సోదరుడు రంగరాజుకి క్షేమంగా అప్పగించారు. ఫ్యామిలీ మరియు గ్రామస్థులు సంస్థ సిబ్బందిని సంతోషంతో ఘనంగా సత్కరించి అభిమానం చాటుకున్నారని సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు తెలిపారు.

## గ్రంధాలయానికి ఇన్వర్టర్ బహుకరణ



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** కొత్తకోట స్థానిక ప్రభుత్వ శాఖ గ్రంధాలయంలో చదువుకుంటున్న నిరుద్యోగుల అభ్యర్థన మేరకు లైబ్రరీకి సుమారు 15 వేల రూపాయల ఇన్వర్టర్ ను శ్రీమతి పైల సన్యాసమ్మ మరియు ఆమె కుమారులు బహూకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చి కొత్తకోట లైబ్రరీలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావించి ఇవ్వడం జరిగిందని పైల సన్యాసమ్మ తెలియజేశారు. ఈమె కొత్తకోట గ్రామంలో బహు విధాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గడిచిన కొన్ని సంవత్సరాలుగా వివిధ కార్యక్రమాలు సేవా తత్పరతతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఈసారి నిరుద్యోగ యువతి యువకులకు ఉపయోగపడే ఇన్వర్టర్ ను బహుకరించడం ఎంతో సంతోషదాయకమని గ్రంథాలయ పాలకురాలు మణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.

## కూటమి నాయకుల వితరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ముఖ్యమంత్రి , తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే 2000 రూపాయల మందులను స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్ డాక్టర్ నాయుడుకు 80 వార్డు జనసేన నాయకుడు కోరిబిల్లీ పరి ఆధ్వర్యంలో అందజేశారు. ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ గొర్లి శేఖర్, కల్పన శ్రీను,, దండ నాగేశ్వరావు.వెదుళ్ల బాలాజీ, బద్ధం సంతోష్, కోరిబిల్లీ మోహన్ కుమార్, కొణతాల భాను సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హైకోర్టు కీలక తీర్పును వెంటనే అమలు చేయాలి

### అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అనకాపల్లి, సబ్బవరం మండలం వంగలి పెట్రో యూనివర్సిటీ భూసేకరణ లో హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని వంగలి గ్రామానికి చేందిన నిర్వాసిత రైతులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యం లో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండ నాయన్ బాబు తదితరులు మట్లాడారు. వంగలి పెట్రో యూని వర్సిటి భూసేకరణ లో వ్యవసాయ కూలీలకు కూడా పునరావాస చట్టం ప్రయో జనాలను పూర్తిస్థాయిలో అందించాల్సిం దేనని హైకోర్టు తేల్చి చెప్పిందని తెలిపారు. అనకాపల్లి జిల్లో పెట్రోలియం యూనివర్శిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘునందన రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈమేరకు కీలక తీర్పు నిచ్చిందిని తెలిపారు. నాలుగు వారాల్లో పూర్తి పూర్తి స్థాయిలో కూలీలకు పునరావాస ప్రయోజ నాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసిం దన్నారు. కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదని పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనం వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలని' అని స్పష్టం చేసిందని అన్నారు. భూసేకరణ చట్టం-2013 లో నిర్దే శించిన నిబంధనల మేరకు పునరావాసం, నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం, చేసిందని అన్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు నాలుగు వారాల్లో గా ప్రభుత్వం జారీ చేయాలని ఆదే శించిందని తెలిపారు డిఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లుకు పరిహారం ఇవ్వక పోయినా, 2013 భూసేకరణ చట్ట నిబంధనల ప్రకారం ఇతర పున రావాస ప్రయోజనాలను కల్పించాలని పేర్కొందని తెలిపారు పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా చెల్లించాలందని తెలిపారు వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాలందని అన్నారు. సబ్బవరం మండలం వంగలిలో పెట్రోలియం యూనివర్సిటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) నిమిత్తం రాష్ట్రం 201.8 ఎకరాల భూమి కేటాయింపునకు 2016, 2017 సంవత్సరాల్లో ఆదేశాలిచ్చిందని. అందులో 20.88 ఎకరాల భూమి పై వివాదం ఏర్పడిందని తెలిపారు యాజమాన్య హక్కుల కోసం గవరరామూనాయుడుతో సహా 73 మంది 2016 నుంచి 2022 ఏడాది వరకు పిటిషన్లు వేశారని తెలిపారు 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని వాళ్ల తరపు సీనియర్ అడ్వాకేట్ కేవిఎస్ మూర్తి, లాయర్లు జై భీమారావు, ఎస్వీఎస్ ఎస్ శివరాం వాదించారని అన్నారు. మార్కెట్ విలువ రూ.13 లక్షలు ఉండగా, కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారన్నారని. భూమిని సాగు చేసే వాళ్లల్లో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలేన్నారు. రాష్ట్రం తరపున స్పెషల్ ప్లీడర్ సింగమనేని ప్రణతి ప్రతివాదన చేస్తూ,అసైనీలకు ఎకరాకు రూ.7 లక్షలు చొప్పున పరిహార చెల్లింపులు చేశామన్నారు. ఎకరాకు రూ.13 లక్షలను మార్కెట్ విలువ కింద చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డీ ఫాం పట్టాలు లేని వారికి కూడా పరిహారం ఇచ్చినందున పునరావాసం చెల్లించక్కర్లేదన్నా.వాదనల తర్వాత హైకోర్టు వంగలి గ్రామంలో మార్కెట్ విలువను 2013లో ఎకరాకు రూ.7 లక్షలుగా ఉందని చెప్పింది. 2017లో రూ.8 లక్షలు, 2019లో ఎకరాకు రూ.8.5 లక్షలు, 2025 ఫిబ్రవరిలో ఎకరాకు రూ.18 లక్షలని గుర్తు చేసింది. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య జరిగిన అధికారిక లావాదేవీల్లో ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా నిర్ణయించారని తెలియజేసింది. కాబట్టి, అసైన్ లకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారం చెల్లించాలని ఆదేశించిందని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పిందని అన్నారు భూమినే నమ్ముకున్న వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయిన వారికి పునరావాస ప్యాకేజీ ప్రయోజనాలు కల్పించాలందని తెలిపారు. ఈ మేరకు నాలుగు వారాల్లో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైకోర్టు కీలక తీర్పు వెలువ రించిందని తెలిపారు గౌవర హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వ గౌరవించి వెంటనే అమలు చేయాలని కోరారు అమలు చేయక పోతే కోర్టు దిక్కారణ నేరం క్రింద హైకోర్టును అశ్రయమిస్తామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో గొర్రేల, మేకల పెంపకం దార్లసంఘం రాష్ట్ర కార్యదర్శి గంటా.శ్రీరాం, యర్రాహ.సోంబాబు, గవర.రాంబాబు సుంకర పెదక్రిష్ణ, ఎ స్వామి నాయుడు, కంద అప్పారావు, యస్ తాతబాబు, సుంకర.శివ లక్ష్మీ, యస్ రాములమ్మ, జట్టి వెంకటేశ్వరరావు, కంద ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లల్ని చదివించండి

### గ్రామ సర్పంచ్ మరియు ఎంపీటీసీ



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులు పాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కొరకు ప్రత్యేకమైన ఎన్రోల్మెంట్ డ్రైవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దండపురంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మరియు సభ్యులు గ్రామంలో పెద్దలు, శ్రేయోభిలాషుల సమక్షంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని , ప్రభుత్వము సమకూరుస్తున్న సదుపాయాలతో పాటు ఉద్దండ పురం పాఠశాల యొక్క ప్రత్యేకతలు ఒక కరపత్రం ద్వారా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతం శెట్టి సత్యారావు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలు ఉన్నాయని క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే బోధన జరుగుతుంటుందని విద్యార్థులకు బట్టలు, పుస్తకాలు, షూస్ లతో పాటు చక్కటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు జరుగుతుందని ఇవన్నీ గ్రామంలో ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఎంపీటీసీ బచ్చల రాజు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తద్వారా మంచి క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్య అలవాటుతోందని తెలియజేశారు గ్రామ పెద్దలు తుమ్మల వెంకటరమణ తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న సదుపాయాలన్నీ వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల శ్రేయోభిలాషి అమలకంటి హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే గొప్ప గొప్ప ఉద్యోగాల్లో రాణిస్తున్నారని తెలియజేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ వెలగా శ్రీను తల్లిదండ్రులతో మాట్లాడుతూ మన పాఠశాలలో విద్యార్థిని చేర్పిస్తే వాళ్ళు సర్వతోముఖాభివృద్ధి సాధించేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. మన గ్రామంలో తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఎస్ఎంసి కోఆప్షన్స్ సభ్యులు బొడ్డ రాజు మరియు తుమ్మల శ్యామ్ కిషోర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు నీలకంఠ కుమార్ , శేఖర్ మాస్టారు, మనోజ్ కుమార్ మాస్టారు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కుక్క ( డాన్) కు ఘన వీడ్కోలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక గాంధీబొమ్మ కూడలి లో డాన్ అనే కుక్క శనివారం రాత్రి చనిపోయింది. సుమారు 25 సంవత్సరాలుగా ఇక్కడ అందరితో కలిసి మెలసి ఉంటూ అందరి అభిమానం, ఆప్యాయతలు పొందింది. వీరు పెట్టేది తింటూ ఈ ప్రాంతానికి రక్షణ గా ఉండేది. వీరి రాకపోకలు గమనిస్తూ వీరితో పాటు అప్యాయంగా ఉండేది. ఈ ప్రాంతీయులు అందరికీ అభిమానమైన ఈ డాన్ (కుక్క) చనిపోవడం తో ఒక్కసారిగా అందరి కళ్ళు చెమర్చాయి. ఈ డాన్ తో విడదీయరాని బంధం ఏర్పడిన ప్రాంతీయులంతా కలిసి దీనికి ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఘన నివాళులు అర్పించారు. దీని చిత్రం తో ప్లెక్సీ బోర్డు లు ఏర్పాటు చేశారు. కూడలిలో ఆదివారం సంతాప సభ ఏర్పాటు చేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఇక్కడ, సమీప ప్రాంతాల్లో ఉన్న సుమారు 100 కుక్కలకు భోజనాలు (బిర్యాని) పెట్టారు. దీనికి అంతిమ రుణం తీసుకున్నారు. స్థానిక పెద్దలు పొలిమేర భరణి కుమార్, పెనుమత్స సాయిరాజు, యాండ్ర రామకృష్ణ, తాడి చక్రవర్తి, మహాత్మా శ్రీను, వరహాలు, పత్రి శివ, యాదగిరి మీనార్ బాబు, ఎన్నంశెట్టి చంటి పావని, కర్రీ శంకరావు, కళాకారుల సంఘము. గాంధీబొమ్మ కూడలి, నాయీబ్రాహ్మణ వీధి. కోట్ని వీధి, పెద్ద వీధి వ్యాపారాలు, స్థానికులు పాల్గొన్నారు

## గృహ నిర్మాణ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి మోసపోవద్దు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):-** గృహ నిర్మాణ లబ్ది దారులు ఆ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి మోసపోవద్దని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని కొమ్మంగి పంచాయితీ రౌరింతాడ గ్రామంలో కొమ్మంగి, కొలపరి, రౌరింతాడ, చల్లాయి, మూల గరువు తదితర గ్రామాల ప్రజలతో తెదేపా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మండలంలో తెదేపాను మరింత బలోపేతం చేసేందుకు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం చర్చించడంతో పాటు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదే క్రమంలో కేంద్ర, రాష్ట్రాలలో కొలువు తీరిన కూటమి ప్రభుత్వాలలో మంజూరైన గృహాలకు సంబంధించి గృహ లబ్ధిదారులు ఎవరు? గృహనిర్మాణ శాఖా అధికారులకు డబ్బులు చెల్లించి మోసపోవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కొమ్మంగి పంచాయితీ తెదేపా యూనిట్ ఇంచార్జ్ సుదర్శన్, లక్ష్మణ్, రౌరింతాడ, చల్లాయి, కొమ్మంగి, మూల గరువు, కొలపరి గ్రామస్తులు కృష్ణవేణి, రాజు, సత్తిబాబు, దీలీప్,

రాము, రమేష్, గిరి, లతో పాటు చింతపల్లి మండల తెదేపా నాయకులు అబ్బాయి నాయుడు, కేశవ నాయుడు, సోమేశ్, గణపతి, ఐ టిడిపి ఇంచార్జ్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాంబికను దర్శించుకున్న చౌర్య పాఠం చిత్ర యూనిట్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో చౌర్య పాఠం సినిమా యూనిట్ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రముఖ సినీ దర్శకుడు నక్కిన త్రినాథ రావు, హీరో ఇంద్ర, హీరోయిన్ పాయల్ , నటుడు రాజీవ్ కనకాల, చిత్ర దర్శకుడు నిఖిల్, అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఆలయ ఈవో వెంపల్లి రాంబాబు, ఆలయ ధర్మకర్తలుసూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు,కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ ఆదివారం నూకాంబిక ఆలయానికి పోటెత్తిన భక్తులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా నాలుగవ ఆదివారం కావడంతో అధిక సంఖ్యలు భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకునీ తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూ లైన్ లో భక్తులకు త్రాగునీరు , పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ వెంపల రాంబాబు పర్యవేక్షించారు, ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ధర్మకర్తలు , కూటమి నాయకులు,భక్తులు తదిరులు పాల్గొన్నారు.

## ముంబైలో సిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న అనకాపల్లి ఎంపీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ అధ్యక్షతన రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ వెస్ట్రన్ రైల్వే స్టడీ విజిట్ మహారాష్ట్ర ముంబైలో మూడు రోజులపాటు జరుగుతున్న పర్యటనలో భాగంగా నేడు ముంబై నగరంలో ప్రసిద్ధమైన సిద్ధి వినాయక మందిరాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం ఆలయ కార్యనిర్వాహక అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సిద్ధి వినాయక ఆలయ ట్రస్ట్ వార్షిక ఆదాయాన్ని ఎక్కువ మొత్తంలో ఆడపిల్లల సంక్షేమం కొరకు వినియోగించడం ముఖ్యంగా ఆడపిల్లల తల్లులు ఫిక్స్ డిపాజిట్ చేయడం అనేది గొప్ప ఆలోచనని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బేటీ బచావో బేటి పడావో నినాదాన్ని మరింత ముందుకు తీసుకెళు _న్నారని ప్రత్యేకంగా ఆలయ ట్రస్టు సభ్యులను అభినందించారు.

## పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వినతులు వెల్లువ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. వి. ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డిఆర్డిఏ, ఐసిడిఎస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు శచి దేవి, కె అనంత లక్ష్మి, సరోజినీ, జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ రావు ,జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు కుచ్చు టోపి పెడుతున్న పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గ చుట్టుపక్క ప్రాంతాల్లో హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంకుల్లో వినియోగ దారులకు కుచ్చుటోపి పెడుతున్నారు. బంకు లు నిర్వహిస్తున్న డీలర్స్ హెచ్.పి యాప్ ద్వారా పెట్రోల్ డీజిల్ కొట్టించుకుంటే వందకు రూపాయలు చొప్పున డిస్కౌంట్ ఇస్తున్నారు. అవి తెలియజేసే డిస్ప్లే బోర్డులు కొన్ని పెట్రోల్ బంకుల్లో పెట్టారు. కొన్ని పెట్రోల్ బంకుల్లో పెట్టకపోవడం వల్ల వినియోగదారులకు దాని గురించి తెలియడం లేదు.కొన్ని పెట్రోల్ బంకుల్లో హెచ్పి యాప్ ద్వారా స్కానింగ్ చేసి పెట్రోలు డీజిల్ కొట్టించుకున్న అవకాశం లేకపోవడం వల్ల బైకులు, కార్లు పెట్రోల్ కొట్టించుకున్న వారు లారీలు కమర్షియల్ వెహికల్స్ లో డీజిల్ కొట్టించుకున్న వారు కి తీవ్ర నష్టం వాటిల్లుతుంది.అదేవిధంగా నర్సీపట్నంలో హెచ్పి గ్యాస్ ఆథరైజ్డ్ డీలర్ వద్ద కూడా డిస్ప్లే బోర్డు లేకపోవడంతో ఈ యాప్ ద్వారా హెచ్పి గ్యాస్ బుక్ చేసుకుంటే ఏడు రూపాయలు తిరిగి కంపెనీ వారు ఇస్తున్నారు ఈ విషయాన్ని తెలియజేసే బోర్డులు కూడా పెట్టకుండా గ్యాస్ ఏజెన్సీ వారు కూడా మోసం చేస్తున్నారు.నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ హెచ్పి బంకుల్లో కూడా హెచ్ పి పే క్యూఆర్ కోడ్ పెట్టకపోవడం, అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల వినియోగదారులు తీవ్ర నష్టపోతున్నారు. ప్రతి బంకులోని గ్యాస్ ఏజెన్సీ వద్ద తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయవలసిన ఇవి ఏర్పాటు చేయకుండా వినియోగదారులు జేబులు గుల్ల చేస్తున్నారు.ముఖ్యంగా పెట్రోల్ బంకులు కనీస సదుపాయాలైన గాలి పెట్టే యంత్రం పేరుకు ఉంటుంది కానీ గాలి కూడా పెట్టరు. అదేవిధంగా మినరల్ వాటర్ ఏర్పాటు చేయవలసి ఉన్న కనీసం ఏర్పాటు చేయరు.దీనిపైన అధికారులు స్పందించి వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అధికారులు చెప్పిన నియమ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకులు నడిచే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.వినియోగదారులకు నష్టం కలగకుండా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ అధికారులు పెట్రోల్ బంకులు గ్యాస్ ఏజెన్సీల వద్ద నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాల్సిం దిగా ప్రజలు కోరుతున్నారు.

# ఎన్నికల హామీని అమలు చేసిన కూటమి ప్రభుత్వం - బుద్ధ నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విజయవంతంగా నడుస్తున్న కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమల్లో భాగంగా నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు కానుకగా మెగా డిఎస్సీ ప్రకటన విడుదల అయ్యిందని శాసనమండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పేర్కొన్నారు. డైనమిక్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకల ను పురస్కరించుకొని ఈ మెగా డీఎస్సీ శుభవార్త విడుదలయ్యిందని, రాష్ట్రంలో డీఎస్సీ అనే పారదర్శక ఉపాధ్యాయ నియామక వ్యవస్థను తీసుకువచ్చి, లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. అలాగే ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడే విధంగా కౌన్సిలింగ్ వ్యవస్థను తీసుకువచ్చి, పక్కాగా అమలు చరిత్ర కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కౌన్సిలింగ్ వ్యవస్థకు పూర్తిగా తూట్లు పొడిచి లక్షలాది రూపాయలను దండుకున్న నీచ చరిత్రను ఒకసారి అందరూ మననం చేసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన 117 జీవోతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ పూర్తిగా చిన్నా భిన్నం అయ్యిందని లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విడిచిపెట్టి ప్రైవేట్ కాన్వెంట్ కి వెళ్ళిపోయారని నాగ జగదీష్ ఆరోపించారు. ఇందుకు గత ఏడాది గణనీయంగా తగ్గిన విద్యార్థుల నమోదులే ప్రత్యక్ష సాక్షాలు అన్నారు. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ ప్రకటన కూడా విడుదల చేయకుండానే పిల్లలు లేకుండా చేసి, స్కూళ్ళను మూసివేసి, తరగతులను విలీనం చేసి ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువ గా ఉందని చూపించారన్నారని నాగ జగదీష్ జగన్ రెడ్డి పై మండిపడ్డారు. వాటన్నిటినీ సరి చేయడానికే యువ నేత నారా లోకేష్ విద్యాశాఖను ప్రత్యేక శ్రద్ధతో తీసుకుని ఒక ఛాలెంజ్ గా నిర్వహిస్తున్నారన్నారని నాగ జగదీష్ అన్నారు. విద్యాశాఖ ను పూర్తిగా పక్షాళన చేసి విద్యార్థుల నమోదులు పెంచడానికి, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు జరిగేలా ఆయన గత కొంతకాలంగా శ్రమిస్తున్నారన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కంకణం కట్టుకుందని, 20 లక్షలు ఉద్యోగాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, విశాఖపట్నం ఐటీ హబ్ గా, ఆర్థిక రాజధానిగా, విశాఖ రైల్వే జోన్ గా, మెట్రో రైల్ ఏర్పాటు, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ చెన్నై టు శ్రీకాకుళం బీచ్ కారిడార్ ఏర్పాటు చేయాలని ఆలోచనతో కేంద్రం సహకారంతో కూటమి ముందుకు సాగుతుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు.

# జీకే వీధిలో చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు

## 50 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసిన జి. కె వీధి టీఎన్ఎస్ఎఫ్



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** జి.కె.వీధి బోడ్డమాను పాకలు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు వేడుకను జి. కె వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భము గా బోడ్డమాను పాకలు పి కొత్తూరు చర్చిలలో చంద్రబాబు కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ రైతు జి. కె వీధి మండలం తెలుగు రైతు అధ్యక్షులు వండలం బాలయ్య సహాయంతో 50 మంది మహిళలకు జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి. కళ్యాణి చీరలు పంపిణీ చేసారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్ టి సెల్ కార్యదర్శి కొర్ర బలరాం జి. కె వీధి మండల తెలుగు రైతు అధ్యక్షులు వండలం. బాలయ్య జి. కె వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట.బుజ్జిబాబు స్థానిక పాస్టర్ వంతల. రమేష్ యువకులు గెమ్మెలి. శివ. చిన్న. అప్పారావు.సుందర్ రావు. ఆనంద్.మల్లేశ్ బూత్ కన్వీనర్ మణుగూరు చిన్నబాయ్ మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి. మహేష్ యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):–** అన్నదేవరపేట గ్రామంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చెసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూచిపూడి హనుమంత రావు, కూచిపూడి లక్ష్మణ్ రావు, ముళ్ళపూడి శ్రీరామచంద్రరావు, కూచిపూడి గణేష్, తొండేపు భరత్, కూచిపూడి సూర్య తేజ, కూచిపూడి నరేంద్ర, కూచిపూడి జగన్, కూచిపూడి శివ , కూచిపూడి సూర్య తేజ, తొండేపు వినోద్, రేగడమిల్లి పండు, జిట్టిమోలు దుర్గారావు , పెనుగొండ బంగారు బాబు, తాత శ్రీను, పేరూరి రమణ, పోలోతు రాజు, కూచిపూడి శివ, విరమళ్ళ బంగారు బాబు , ,ఐనాల గోపి,కొండె వెంకట్రావు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనటం జరిగింది

# ఎందుకీ పాలాభిషేకాలు..!?

జన్మనిచ్చిన అమ్మ
పెంచి పెద్ద చేసిన నాన్న
చదువు నేర్పిన గురువు
ఆప్యాయత చూపే అన్న
తోడబుట్టిన చెల్లి
రక్తం పంచుకుపుట్టిన తమ్ముడు
వీరి పుట్టిన రోజులు చేస్తున్నావా..
అసలు అవెప్పుడో
గుర్తుంటాయా..
అభిమాన హీరో..
రాజకీయ నాయకుడు..
అతడేంటి.. అతగాడి
బిలికూతురైనాలిబి..కోడలైనా..
అల్లుడైనా..కొడుకైనా..
వీరి పుట్టిన రోజుల నాడు మాత్రం రక్తదానం..
పైగా మెగా కాంప్..
ఇవన్నీ గాక పాలాభిషేకాలు..
ఆస్పత్రిలో పళ్ళు పంపిణీ..
ఊరంతా బానర్లు..
వాళ్ళ చుట్టూ చక్కర్లు..
గంతులెయ్యడానికి నిక్కర్లు..
బాండ్ బాజాలు..
కనిపిస్తే జేజేలు..
ఒక్క ఉపకారం చెయ్యకపోయినా..
అసలు పలకరించకపోయినా
నీ దృష్టిలో వాళ్ళు రాజాలు..!

నీ హీరో లేదా నాయకుడు...
కాదా నాయకురాలు..
లేదా నాయకుడు..
అతడు ముఖ్యమంత్రే అవనీ..
ఎవరైతేనేమి..
ఒక్కనాడైనా
ఇంటికి పిలిచాడా..
టీ నీళ్ళయినా పోసాడా..
నిన్ను రక్తం ఇవ్వమని చెప్పే
అతగాడు ఇస్తున్నాడా..
పోనీ రోజూ కనిపించే
నీ నాయకుడైనా
కేకు కోసి
నీ నోట్లో పెడుతున్నాడా
పార్టీకి పిలిచి పీటేస్తున్నాడా..
ఒకవేళ ఆయన ఇంట్లో జరిగే
పెళ్ళికో..పేరంటానికో
వందలాదిమందితో పాటు నీకూ ఓ కార్డు
ముక్క పడేసినా
అక్కడ..వీఐపీలకు
ఓ టెంటు..
సెపరేటు ట్రీట్మెంటు
అదో పెద్ద స్టంటు..
మరి నువ్వో
నలుగురితో పాటు నారాయణా
మారు మాటాడితే
గుంపులో గోవిందా..
ఒకవేళ నువ్వు విఐపి
టెంటులోకెళ్తే దాబుగా
నీలం చొక్కా గార్డు
తరిమేస్తాడు రు'బాబు'గా..
ఎందుకొచ్చిన తంటా
ఇంట్లో పెద్దోళ్ళకు
ఒళ్ళు మంటా..!

నాయకుల దృష్టిలో నువ్వు
ఓ వెర్రి పువ్వు..
నీపై ఓ పనికిరాని నవ్వు..
నీ చెవిలో పువ్వు..!

పళ్ళు పంచు..
నీ తాతకి నివాళిగా..
నాన్నకి గుర్తుగా..
మళ్లీ ఇస్తూ ఇస్తూ ఓ ఫోటో..
పేపర్లో వార్త..
ఇవన్నీ వద్దు..
తృప్తే ముద్దు..
చెయ్యగలిగినంతా చెయ్యి..
హంగు..ఆర్భాటం వద్దు..
రక్తం ఇవ్వు...
నాన్న పుట్టిన రోజు నాడు
అమ్మ మెచ్చిన తీరున..
ఆగస్టు 15..అక్టోబర్ 2..
ఇలా ఓ గొప్ప సందర్భంలో..
ఆపై జనాలకి ఎప్పుడు అవసరమైతే అప్పుడు..!

అన్నదానం..విద్యాదానం
శ్రమదానం..అన్నిటినీ
మించి రక్తదానం..
ఆపై నేత్రదానం..గొప్పవే..
కాని హీరోలు..నాయకులు..
వారి కూతుళ్ళ పేర
అప్పు తెచ్చి మరీ చేస్తున్నావే
అది అపాత్రదానం
అందుకేరా అబ్బాయ్
కాస్త నిదానం..
ఇలా అనవసర సందర్భాలు
లేనిపోని దర్పాలు
జర భద్రం..
వారంతా కాటేసే సర్పాలు..
వారి దృష్టిలో
నీలాంటి వాళ్ళు
అల్లా టప్పాలు..
నీతో చెప్పేసి నాలుగు పుచ్చుటప్పాలు..
నిన్ను వాడుకుని వదిలేసే
నయా జమానా వల్లప్పాలు..
ఇలాంటి వారిని నమ్మితే
దానాల సంగతేమో గాని
నీ బ్రతుకే బలిదానం..!

గొప్పలు పోకుండా..
తనకు మాలిన ధర్మం చేయక..
నీకు ఉన్నంతలో..
చేతనైనంతలో..
అవసరమైన వారికి
అవసరమున్నంతలో
చెయ్యి దానం..
నిజమైన ఆర్తుని లోగిలి..
అది దేవుని సన్నిధానం
అలాంటి వారికి చేసే దానం
మానవతతో అనుసంధానం..
నీకు నువ్వు
చెప్పుకోగలిగే సమాధానం..
అతి పెద్ద అవధానం!!

**సురేష్ కుమార్**
**9948546286**

# 15 వ ఆర్థిక సంఘానికి సూచనలు అందజేసిన ఎంపీపీ గొర్లి సూరిబాబు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** ఇటీవల అమరావతి లో 15 వ ఆర్థిక సంఘానికి సలహాలు, సూచనలు అందజేయడానికి ఏర్పాటు చేసిన సదస్సు కు అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు పాల్గొని తమ సూచనలు అందజేశారు. రాష్టంలో 1150 వేల మంది మందిలో 600 ఎంపీపీ లు, 600 జడ్పీటీసీ లు, సర్పంచ్ లతో కలిపి18 మంది ఎంపిక కాగా అందులో 4 గురు జడ్పీటీసీ లు, 4 గురు ఎంపీపీ లు 10 మంది సర్పంచ్ లు లో అనకాపల్లి జిల్లా కేంద్రం అనకాపల్లి ఎంపీపీ కి మండలం నుండి ఆర్థిక సంఘానికి సూచనలు అందజేయడానికి ఆహ్వానం లభించింది. ఈ సదస్సు లో ఎంపీపీ గొర్లి సూరిబాబు అందజేసిన సలహాలు, సూచనలు ఆలోచింపజేశాయి. ఈ సదస్సు లో ఎంపీపీ మాట్లాడుతూ 2025 లో 2011 సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తే ఎలా అని అడిగారు. 2011 లో అనకాపల్లి మండలంలో 65 వేలు మంది జనాభా ఉంటే 2025 నాటికీ 1 లక్ష మంది జనాభా పెరిగారని పాత జనాభా ప్రతిపాధిక పైన నిధులు మంజూరు చేస్తే ఎలా సరిపోతాయని అడిగామని అప్పటికి ఇప్పటికే నిత్యావసర వస్తువులు ధరలు, జనాభా కూడా పెరిగినట్లు తెలియజేశామని ఎంపీపీ తెలిపారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు, వచ్చే 16 వ ఆర్థిక సంఘం నిధులు 2025 జనాభా ప్రాతిపాధికన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని సూచించినట్లు తెలిపారు. రాష్ట్రం 32 మండల పరిషత్ లు ఉన్నాయని అందులో 15 వ ఆర్థిక సంఘం నిధులు లో 80 శాతం జీఎస్టీ కటింగ్ అయిపోతుందని మండల పరిషత్, పంచాయితీ లకు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాలకు జీఎస్టీ తీసివేయాలని కోరినట్లు తెలిపారు. జీఎస్టీ తీసివేస్తే ఆ డబ్బులు తో మిగిలిపోతున్న పనులు పూర్తి చేయడానికి ఉపయోగపడుతుందని తెలియజేసినట్లు చెప్పారు. త్రాగునీరు, పారిశుధ్యం కు వినియోగించాలన్న 40 శాతం ట్రయిడ్ నిధులు లో కొన్ని మండలాల కు సరిపోతుందని, 60 శాతం ఇచ్చే అన్ ట్రయిడ్ నిధులు కొన్ని మండలాల్లో పనులు చేయగా మిగిలిపోతుందని రాష్ట్రం లో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ఆయా ప్రాంతాలు ను బట్టీ వివిధ మండలాల్లో ఒకో గ్రామానికి ఒక్కో రకమైన అవసరాలు కూడినపనులు ఉంటాయని ట్రయిడ్, అన్ ట్రయిడ్ ఈ విధానాన్ని తీసివేసి మొత్తం నిధులు మండల పరిషత్, లేక పంచాయితీ లకు కేటాయిస్తే అప్రాంతాల్లో ఉన్న అవసరాల మేరకు నిధులను అభివృద్ధి పనులకు వాడుకోవడానికి అవకాశం ఉంటుందని ఈ మార్పులు చేసి వెసులుబాటు కల్పించాలని అన్ని జార్జ్ మాథ్యూస్ ని కోరినట్లు ఎక్కువగా అవసరాలు ఉన్నచోట పనులకు ట్రయిడ్లో 40 శాతం, అన్ట్రయిడ్ తక్కువ అవసరాలు ఉన్నచోట పనులకు 60 శాతం నిధులు కేటాయించడం సమంజసం కాదని తెలిపినట్లు చెప్పారు. అన్ని రాష్ట్రాల వారు నిధులు ఇచ్చేయమని అడగగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వెళ్లిన ఎంపీపీ బృందం నిధులు ఎందుకు ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి, వెసులుబాటు కల్పించి నిధులు ఇస్తే ఎలా అభివృద్ధి చేస్తామనేది ఆర్థిక సంఘం చైర్మన్ కి వివరించినట్లు తెలిపారు.

# నిర్ణీత సమయంలో వినతులు పరిష్కరించాలి

## జాయింట్ కలెక్టరు ఎమ్ జాహ్నవి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన వినతులను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టరు ఎమ్ జహ్నవి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, పత్యేక డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న వినతులు గురించి వెంటనే సంబంధిత అదికారుల ను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిష్కారం కాని వినతుల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన వినతులు నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ స్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీ దారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకు గల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డి ఆర్ డి ఎ, ఐ సి డి ఎస్ మరియు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు శచి దేవి, కె అనంత లక్ష్మి, సరోజినీ, జిల్లా అటవీ శాఖ అధికారి లక్ష్మణ రావు ,జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హొటల్స్, లాడ్జీలను తనిఖీ చేసిన పోలీసులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** అనకాపల్లి జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు, వివిధ హొటల్స్, లాడ్జిలలో, పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనుమానితుల వివరాలను సేకరించడం, హొటల్స్ మరియు లాడ్జీల లాగ్ బుక్లను పరిశీలించడం, గుర్తింపు పత్రాల నమోదు విధానం తదితర అంశాలపై ఖచ్చితమైన తనిఖీలు చేపట్టారు. గైడ్లైన్స్ ప్రకారం నడవాలని లాడ్జ యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు చేయబడ్డాయి.మహిళల భద్రత, శాంతి స్థాపన, మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడం ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.పరారీలో ఉన్న నిందితులు, అనుమానితులు, చెడు ప్రవర్తన కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచేందుకు ఈ తనిఖీలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలను మరింత కఠినంగా కొనసాగించనున్నామని, నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

2nd pages.qxd 4/21/2025 8:26 PM Page 8






## బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లు.. ఆ ఇద్దరికి మళ్లీ చోటు.. తెలుగు కుర్రాడికి ఛాన్స్

**ఇంటర్నెట్ డెస్క్:** భారత క్రికెట్ బోర్డు 2024-25 ఏడాదికి సంబంధించి సెంట్రల్ కాంట్రాక్ట్‌లను ప్రకటించింది. గత సంవత్సరం బీసీసీఐ ఆగ్రహానికి గురై కాంట్రాక్ట్‌ను కోల్పోయిన శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌కు మళ్లీ చోటు దక్కింది. ఇక తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డికి అవకాశం వచ్చింది. మొత్తం 34 మంది క్రికెటర్లను నాలుగు కేటగిరీల్లో ఎంపిక చేసింది.

**గ్రేడ్ ఎ+లో ఎవరంటే?**

కాంట్రాక్టుల్లో టాప్ కేటగిరీ అయిన గ్రేడ్ ఎ+లో నలుగురికి అవకాశం వచ్చింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా ఇందులో ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.7 కోట్లను వేతనం ఇవ్వనుంది. బుమ్రా మినహా మిగతా ముగ్గురూ టీ20లకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. అయినా, టాప్ గ్రేడ్‌లోనే కొనసాగడం విశేషం.

గ్రేడ్ ఎలో వీరే..

ఈ గ్రేడ్‌లో ఆరుగురు ప్లేయర్లకు చోటు దక్కింది. హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమీ, రిషభ్ పంత్ ఉన్నారు. వీరికి ఏడాదికి రూ.5 కోట్ల చొప్పున భత్యాలు అందుతాయి.

**గ్రేడ్ బిలో ఎవరంటే?**

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గ్రేడ్ బి కాంట్రాక్ట్ వచ్చింది. అతడితోపాటు కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్‌కు ఛాన్స్ వచ్చింది. అయ్యర్‌ను



గతేడాది కాంట్రాక్ట్ నుంచి తీసేసిన సంగతి తెలిసిందే. ఈ జాబితాలోని వారికి సంవత్సరానికి రూ.3 కోట్ల వేతనం వస్తుంది.

**గ్రేడ్ సి జాబితా ఇదే..**

యువ క్రికెటర్లకు ఎక్కువగా ఈ జాబితాలోనే చోటు దక్కింది. టీ20ల్లో కీలకంగా మారిన వారిని ఎక్కువగా ఎంపిక చేయడం గమనార్హం. రింకు సింగ్, తిలక్ వర్మ, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె, రవి బిష్ణోయ్, వాషింగ్టన్ సుందర్, ముకేశ్ కుమార్, సంజుశాంసన్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రజత్ పటీదార్, ధ్రువ్ జురెల్, సర్ఫరాజ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, ఆకాశ్ దీప్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణాకు అవకాశం లభించింది. వీరికి ఏడాదికి రూ. కోటి చొప్పున చెల్లించనుంది.

## కోహ్లీ - ధావన్‌ను అధిగమించిన రోహిత్ శర్మ

**ఇంటర్నెట్ డెస్క్:** ఎట్టకేలకు రోహిత్ శర్మ ఫామ్‌లోకి వచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 45 బంతుల్లోనే 76 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో 177 పరుగుల టార్గెట్‌ను కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ సందర్భంగా రెండు ఘనతలను రోహిత్ తన ఖాతాలో వేసుకున్నాడు. అందులో ఒకటి విరాట్ కోహ్లీని అధిగమించగా.. రెండోది శిఖర్ ధావన్‌ను దాటేశాడు. మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్‌పై రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలూ చేశాడు.

ఐపీఎల్‌లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సొంతం చేసుకున్న భారత క్రికెటర్‌గా రోహిత్ అవతరించాడు. సీఎస్కే )తో మ్యాచ్‌లో రోహిత్ హాఫ్ సెంచరీ చేసి పీఓటీఎం అవార్డును దక్కించుకున్నాడు. ఇప్పటివరకు 20 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను సొంతం చేసుకున్నాడు. విరాట్ కోహ్లీ (19) తర్వాత స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో ఏబీ డివిలియర్స్ (25)



అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. రోహిత్ 264 మ్యాచుల్లో 6,786 పరుగులు సాధించాడు. ఇందులో 2 సెంచరీలు 44 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ లిస్ట్‌లో విరాట్ కోహ్లీ (8,326) టాపర్. అతడు కేవలం 260 మ్యాచుల్లోనే ఈ ఘనత సాధించాడు. మొత్తం 8 సెంచరీలు, 59 అర్ధశతకాలు నమోదు చేశాడు. ఇప్పటివరకు రెండో స్థానంలో ఉన్న శిఖర్ ధావన్ (6,769) మూడో స్థానానికి పడిపోయాడు.

**యెల్లో జెర్సీ ఫ్యాన్స్ కూడా మద్దతే: రోహిత్**

"నా కోసం యెల్లో జెర్సీ వేసుకొని వచ్చిన ఫ్యాన్స్ కూడా నాకు మద్దతుగా నిలిచారు. నిజంగా క్రికెట్‌ను అభిమానించేవారు ఇలానే ఉంటారు. వాంఖడే మైదానం ప్రత్యేకత అదే. మరో రెండు ఓవర్లు ఉండగా 'ఇంపాక్ట్' ప్లేయర్‌గా మైదానంలోకి రావడం వల్ల పెద్దగా డిఫరెన్స్ ఏమీ ఉండదు. అయితే, దాదాపు 18 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయకుండా ఉండి బ్యాటింగ్‌కు రావడం కూడా తేలికేం కాదు. నా జట్టు నా నుంచి ఏం కోరుకుంటుందో దానిని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తా. ఒకవేళ నన్ను నేరుగా బ్యాటింగ్‌కే రమ్మన్నా ఇబ్బందిపడను. ఇక నా పేరిట ఉన్న స్టాండ్ వైపు సిక్స్ కొట్టడం సరదాగా అనిపించింది. నా వరకైతే చివరివరకూ ఉండి మ్యాచ్‌ను ముగించడం బాగుంది. వరుసగా మూడు మ్యాచులు గెలిచి మళ్లీ ప్లేఆఫ్స్ రేసులో నిలిచాం. గతంలో చెప్పా.. చిన్నారిగా ఉన్నప్పుడు మైదానం లోపలికి అనుమతించలేదు. ఇప్పుడు నాకంటూ ఓ స్టాండ్ ఉంది. ఇదే అతిపెద్ద గౌరవం" అని రోహిత్ వెల్లడించాడు.

## క్వాలిఫై కాకపోతే.. 2026 సీజన్ కోసం బెస్ట్ 'ఫైనల్ ఎక్స్‌ఐ' పైనే దృష్టి: ధోనీ

**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్) ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. తాజాగా ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమిపాలు కావడంతో పరిస్థితి కఠినంగా తయారైంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆఖరిస్థానంలో ఉన్న సీఎస్కే మిగిలిన ఆరు మ్యాచుల్లోనూ గెలవాల్సిందే. అయితే, తాము ప్లేఆఫ్స్‌కు చేరుకోవడం కష్టమనే అభిప్రాయం చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోనీ మాటల్లోనే కనిపిస్తోంది. వచ్చే ఏడాది కోసం ఇప్పట్నుంచే సిద్ధమవుతామని పరోక్షంగా వెల్లడించాడు. ముంబయితో మ్యాచ్ అనంతరం ఫలితంపై ధోనీ మాట్లాడాడు.

"ఈ మ్యాచ్‌లో మేం చాలా అంశాల్లో వెనకబడ్డాం. రెండో ఇన్నింగ్స్‌లో తేమ ప్రభావం ఉంటుందని తెలుసు. బ్యాటింగ్‌లోనూ మిడిల్ ఓవర్లలో దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. జస్‌ప్రీత్ బుమ్రా డెత్ ఓవర్లలో అత్యుత్తమం. ఎప్పుడైతే ముంబయి డెత్ ఓవర్లను కాస్త ముందుగా మొదలుపెడతారో.. అప్పుడు మరింత దూకుడుగా ఆడాలని భావించాం. బుమ్రా పరుగులు ఇవ్వడం కూడా మాకు కలిసొచ్చే అంశమే. కానీ, మిడిల్ ఓవర్లలో ఇంకొన్ని పరుగులు రాబట్టి ఉంటే బాగుండేది. ఇక్కడ 175 రన్స్ టార్గెట్ కష్టమేం కాదు. మా యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే ఆడిన తీరు బాగుంది. మొదట్లో అతడి ఆటను ఎక్కువగా చూడలేదు. ఇలాగే నాణ్యమైన షాట్లు కొడుతూ ఉంటే తప్పు కుండా మంచి భవిష్యత్తు ఉంటుంది. అప్పుడు టాప్ ఆర్డర్ రాణిస్తే మిడిలార్డర్‌పై భారం తగ్గుతుంది" అని ధోనీ ( వెల్లడించాడు.

**ఇక నుంచి అదే కర్తవ్యం..**

"లక్ష్య ఛేదనలో తొలి ఆరు ఓవర్లే అత్యంత కీలకం. బంతిపై పట్టు దొరికేది అప్పుడే. కానీ, మా బౌలర్లు ఎక్కువగా పరుగులు ఇవ్వడంతో వారికి విజయం తేలికైంది. ఆ జట్టు ఓపెనర్లు వేగంగా ఆడేశారు. ఇక సూర్య సూపర్ ప్లేయర్. స్పిన్ బౌలింగ్‌లో బాగా ఆడతాడు. ఎవరైనా సరే ఓ విషయం గ్రహించాలి. మనం మంచి క్రికెట్ ఆడటం వల్లే విజయం సాధించాం. అదే సమయంలో గొప్ప క్రికెట్ ఆడనప్పుడు ఎక్కువగా భావోద్వేగానికి గురికాకూడదు.



అలాగే ప్రాక్టికల్‌గానూ ఉండాలి. ఇలాంటి పరిస్థితులు గతంలోనూ చూశాం. 2020 సీజన్ మాకు కలిసి రాలేదు. కానీ, ఆ తర్వాత ఏడాది మా ఆటపై దృష్టిపెట్టాం. అనుకొన్న ప్రణాళికలు అమలుచేశాం. ఇప్పుడు కూడా మాకు ఏదీ కలిసిరావడం లేదు. ఇకనుంచి ఒక్కో మ్యాచ్ ఫలితం గురించి ఆలోచిస్తాం. వచ్చే ఏడాది కోసం సరైన కూర్పును తీర్చిదిద్దుకొనేందుకు మాకు అవకాశం వచ్చింది. అయితే, మరీ ఎక్కువగా ఆటగాళ్లను మార్చాల్సిన అవసరం లేదు. మెరుగైన ఆటతీరు ప్రదర్శించి క్వాలిఫై కావడానికి ప్రయత్నిస్తాం. అలా కుదరకపోతే వచ్చే సీజన్ కోసం ఫైనల్ ఎక్స్‌ఐను ప్రిపేర్ చేసుకుంటాం. మళ్లీ బలంగా తిరిగొస్తాం" అని ధోనీ తెలిపాడు.

## అందుకే సినిమాలకు దూరమయ్యాను: రంభ

**ఇంటర్నెట్ డెస్క్:** 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ హీరోయిన్ సినిమాలకు దూరమై 15 ఏళ్లు గడిచాయి. ప్రస్తుతం ఓ టీవీ రియాలిటీ షోకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వివాహం అనంతరం కెనడాలో స్థిరపడినట్లు వెల్లడించారు. ఇప్పుడు మళ్లీ తెరపై కనిపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

**నా కుటుంబం వల్లే రీఎంట్రీ..**

నా పిల్లలకు ఒక వయసు వచ్చేవరకూ తల్లిగా పూర్తి బాధ్యత తీసుకున్నాను. వారిని దగ్గరుండి చూసుకున్నాను. ఇప్పుడు మా బాబుకు 6 ఏళ్లు. కుమార్తెలకు 14, 10 ఏళ్లు. వాళ్లు ఇప్పుడు ఎవరిపైనా ఆధారపడకుండా పనులు చేసుకుంటున్నారు. వాళ్లను చూసుకోవడం కోసమే నేను ఇన్నేళ్లు సినిమాలకు దూరమయ్యాను. కానీ, నాకు సినిమాలపై ఉన్న ఆసక్తి నా భర్తకు తెలుసు. ఆయన ప్రోత్సాహంతోనే ఈ షోకు న్యాయనిర్ణేతగా వ్యవహరించేందుకు అంగీకరించాను. ఈ షో కోసం నన్ను సంప్రదించినప్పుడు ఇందులో భాగం కావాలా, వద్దా అని ఆలోచించాను. నా కుటుంబం నన్ను పోత్సహించింది.

**ఎంతో భయపడ్డాను..**

మొదటిసారి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఎలా భయపడ్డానో ఇటీవల ఈ కార్యక్రమం కోసం డ్యాన్స్ వేసినప్పుడు అంతే భయపడ్డాను. వ్యాన్‌లో నుంచి కిందకు రావడానికి కూడా సంకోచించాను. కానీ, ఒక్కసారి స్టేజ్ మీద డ్యాన్స్ వేశాక అందరి చప్పట్లు నాలో భయాన్ని



పోగొట్టాయి. 30 ఏళ్ల క్రితం మేజిక్ మరోసారి రిపీట్ అయిందన్నారు.

**నటన నా రక్తంలోనే ఉంది..**

ఇటీవల ఒక ప్రారంభోత్సవానికి వచ్చాను. అక్కడి జనాలు నాపై ఎంతో ఆదరణ చూపారు. వారు నన్ను ఆదరించిన తీరు చూసిన తర్వాత నాకు సినిమాలపై మరోసారి ఆసక్తి కలిగింది. 15 ఏళ్లు దూరమైనప్పటికీ నటన నా రక్తంలోనే ఉంది. నాతో పాటు ఇండస్ట్రీకి వచ్చిన ఎంతోమంది నేటికీ నటిస్తూనే ఉన్నారు. అందుకే నేను కూడా మరోసారి వెండితెరపై కనిపించాలని నిర్ణయించుకున్నాను.

## కంచి విశ్వవిద్యాలయ ప్రవేశాలకు విశేష స్పందన






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు పూజ్యశ్రీ శంకర విజయేంద్రసరస్వతీ శంకరాచార్య స్వామివారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహావిద్యాలయం (డీమ్డ్ యూనివర్సిటీ) కంచి, తమిళనాడు, సాంప్రదాయ పాఠశాల, శ్రీ శంకర సంస్కృతి పాఠశాల, శ్రీ శంకర సరస్వతి పాఠశాల, శాస్త్రసరణి పాఠశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల, శ్రీకంచి కామకోటి శంకర విద్యాలయ తదితర విద్యాసంస్థలలో నిర్వహించే వివిధ కోర్సులకు ఈ నెల 21 వ తేదీన విశాఖపట్నం శంకరమఠంలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించబడింది. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఆచార్య గుళ్లపల్లి శ్రీనివాస్, డీన్ కె. వెంకటరమణ, ఆలూరి కెంపనాథ్ (డైరెక్టర్-శంకర సంస్కృతి పాఠశాల) కార్యక్రమాన్ని ఉద్దేశించి శంకరమఠంలో మాట్లాడుతూ... అతితక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందచేస్తున్న ఈ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న స్పాట్ అడ్మిషన్ లను అర్హులైన విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. ఆయా విద్యాసంస్థల్లో ఆరవతరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హాస్టల్ వసతి కూడా ఉందని, విద్యానంతరం ప్లేస్ మెంట్ సదుపాయం కూడా లభిస్తుందన్నారు.

ఎంపీసీ, బైపీసీ, ఎమ్ఈసీ, సీఈసీ విద్యార్థులకు జేఈఈ, నీట్, సీఏ, ఫౌండేషన్, క్లాట్ ప్రత్యేక పరీక్షల కోసం శిక్షణ కూడా లభిస్తుందన్నారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్ షిప్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. సనాతనధర్మంలో పొందుపరచబడిన సాంప్రదాయ విలువలతో కూడిన శ్రేష్ఠమైన విద్యను విద్యార్థులకు అందించడమే శ్రీ కంచి కామకోటి పీఠాధీశ్వరులు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల లక్ష్యమని వెల్లడించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ డా. దండిభొట్ల నాగేశ్వరరావు మరియు డా. కోటేశ్వరరావు తదితరులు స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. విశాఖపట్నం శంకరమఠం కార్యనిర్వాహకవర్గం అధ్యక్షులు టి. రవిరాజు కార్యదర్శి తల్లాప్రగడ అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 150 మందికి పైగా తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. సదరు కౌన్సిలింగ్ కార్యక్రమం రేపు అనగా 22.04.2025 తేదీన విజయనగరంలో ది సన్ స్కూల్ ప్రాంగణంలోనూ మరియు శ్రీకాకుళంలో గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ మహాలక్ష్మి నగర్ కాలనీ, డీఈఓ ఆఫీస్ ఆవరణలో జరగబోతుందని తెలిపారు.

మరిన్ని వివరాలకు 9655035217 నంబరును సంప్రదించగలరు

## ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

### 75కేజీల భారీ కేక్ ని కట్ చేసిన టిడిపినేత డా.కంచర్ల, మిఠాయిలు, పళ్లరసం పంపిణీ






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం విశాఖ తూర్పునియోజకవర్గంలోని ఆరిలోవ ట్రస్ట్ కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, నిరుపేదల మధ్య ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కంచర్ల వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్(కెడబ్ల్యూజెడబ్ల్యూఏ) జాతీయ అధ్యక్షులు, ఎస్ఎస్-ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత, విశాఖ విద్యాదాత, సీనియర్ టిడిపి నాయకులు డా.కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, పరిపాలనాదక్షుడు నారాచంద్రబాబునాయుడుని.. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నఆంధ్రప్రదేశ్ శుభిక్షంగా పేదలకు సంపూర్ణ సంక్షేమం అందుతున్న రాష్ట్రంగా పేరుపొందిందన్నారు. చంద్రబాబుకి ఆ షిర్డీ సాయినాధుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించేలా దీవించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. విజన్ ఉన్న నాయకుడి పరిపాలన దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా నిలబెట్టే స్థాయికి చేరుకుంటుందని కొనియాడారు. రాష్ట్రాన్ని పరిపాలంచే నాయకుడు ముందుచూపు, సమయస్ఫూర్తి ప్రజల సంక్షేమానికే ఉపయోగ పడుతందనడానికి సీఎం చంద్రబాబు సుపరిపాలన ఒక నిదర్శనంగా చెప్పుకొచ్చారు. ప్రతీ ఏటా మాదిరిగాగానే ఈ ఏడాది కూడా ఆయన పుట్టిన రోజు భారీ కేక్ ను కట్ చేయడంతోపాటు, నిరుపేదేలకు ద్రాక్షరసం, మిఠాయిలు పంపిణీ చేసి తూర్పునియోజకవర్గంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఏటా నిర్వహించినట్టుగా ఈ ఏడాది చేపట్టిన జన్మదినోత్సవ కేక్ కటింగ్ లో 75 కేజీల కేక్ నికట్ చేశామని.. ప్రతీ ఏడాదికి ఒక కేజీ చొప్పున పెంచుకుంటూ వస్తున్నామన్నారు. అంతకు ముందు ఆరిలోవ ఆలయాల్లో చంద్రబాబుపేరులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హేపీ బర్త్ డే టూ యూ సీఎం చంద్రబాబు సర్ అంటూ కార్యకర్తలు, నాయకులు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు నాగు, అరుణ, సుధీర్, ఆరిలోవ ప్రాంత టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మొక్కులు తీర్చేందుకు గుడికొచ్చిన భక్తులు

### శివుని విగ్రహం చూడగా.. తన్మయత్వంతో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖలో ఓ శివాలయంలో అద్భుతం జరిగింది. ఎప్పుడూ దీక్షలో ఉన్నట్టుగా కళ్లు మూసినట్టు ఉన్న శివుడి విగ్రహంలో.. ఈరోజు ఓ కన్ను తెరిచి ఉన్నట్టు కనిపించింది.ఎడమ కన్ను మూసి.. కుడి కన్ను తెరిచి చూస్తున్నట్టుగా ఆ దృశ్యం దర్శనమిచ్చింది. దీంతో ఈ అద్భుతాన్ని చూసేందుకు జనం తరలివస్తున్నారు. గాజువాక ఆటోనగర్ వెళ్లే మార్గంలో.. యాదవ జగ్గరాజుపేట సమీపంలోని బీహెచ్‌పీవీ గోడకు ఆనుకుని దుర్గా నాగలింగేశ్వర ఆలయం ఉంది. ఈ ఆలయంలో విగ్రహం స్వయంభుగా వెలిసింది. ఈ ఆలయంలోనే ఓ పెద్ద పుట్ట కూడా ఉంది. పుట్టకు ఆనుకొని శివుడు సుబ్రహ్మణ్యస్వామి నాగబంధం విగ్రహాలు కూడా ఉన్నాయి.

అయితే ప్రతిరోజు మాదిరిగానే అర్చకుడు ఉదయాన్నే ఆలయానికి వెళ్లారు. అక్కడ విగ్రహానికి విభూదితో అభిషేకం చేస్తున్నారు. ఈ సమయంలో శివుని కుడి కన్ను తెరిచి ఉన్నట్టు కనిపించింది. దీంతో అవాక్కైనా అర్చకులు.. పూజలు చేశారు. విషయాన్ని స్థానికులకు



చెప్పారు. విషయం తెలుసుకొని ఆ దృశ్యాన్ని చూసేందుకు తరలివస్తున్నరు భక్తులు. స్వామివారి దర్శనానికి వెళ్లి కొబ్బరికాయ కొట్టి తమ పూజలు చేస్తున్నారు. గాజువాక నియోజకవర్గం ఆటోనగర్ యాదవ జగ్గరాజుపేట వెళ్లే మార్గంలో ఉన్న ఆలయంలో ఈ వింత చోటుచేసుకుంది. అయితే శివయ్య కుడి కన్ను తెరవడం గ్రామానికి అదృష్టమని కొంతమంది చెబుతుంటే.. అరిష్టమనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే.. విభూది అభిషేకం సమయంలో కంటి పై ఆకారం అలా ఏర్పడి ఉంటుందని మరికొందరు అంటున్నారు.

## పెదపూడి సచివాలయంలో సిబ్బంది కొరత..!!

### పనులు పూర్తి కాక అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు!!!



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలోని పంగిడి, చిన్నయ్యపాలెం, రాజుపాలెం, ఎస్ ఎల్ నగరం వంటి సుమారు ఐదు గ్రామాల ప్రజలకు పెదపూడి పంచాయతీ సచివాలయం సిబ్బంది కొరత వలన, ఉన్న సిబ్బంది కి సమయపాలన లేకుండా ఉదయం 11 గంటలైనా ఎవరూ రావడం లేదని వివిధ కారణాలతో సచివాలయానికి వస్తున్న ప్రజలకు వారి పనులలో జాప్యం జరుగుతుందని ఇదేవిధంగా సచివాలయానికి వచ్చి ప్రతిరోజు తిరిగి వెళ్ళిపోవాల్సి వస్తుందని వాపోతున్నారు. అదేవిధంగా ఉన్న సిబ్బంది కూడా మండల కేంద్రానికి చిట్టచివరి గ్రామం కావడం వలన అధికారులు పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉండడంతో సమయపాలన పాటించకుండా వారికి నచ్చిన టైంలో రావడం వివిధ కారణాలు చెప్పి వెళ్లిపోవడం అనే పద్ధతి కొనసాగుతుందని ఇలా అయితే తమకు పనులు ఏ విధంగా జరుగుతాయని సిబ్బంది లేకపోవడంతో ఎండలతో పక్క పంచాయతీలకు వెళ్ళవలసి వస్తుందని ఇకనైనా సచివాలయానికి తగినంత సిబ్బందిని కేటాయించి ప్రజలకు ప్రభుత్వ సేవలను అందించాలని డిమాండ్ చేస్తున్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com